

ఆరోగ్యయోగమే!

యోగా మాసోత్సవం ఆరంభంలో మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం, మే 21 (ఆంధ్రజ్యోతి): జీవన విధానంలో యోగా సాధనను ఒక భాగంగా చేసుకుంటే చాలా అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గౌతమి ఘాట్‌లో బుధవారం యోగా మాసోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21 నుంచి నెల రోజుల పాటు యోగా సాధనపై 'యోగాంధ్ర-2025' నినాదంతో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. వచ్చే నెల 21న విశాఖ పట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొంటారన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ యోగా మాసోత్సవానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేశారన్నారు. ప్రధాని మోదీ రాక సందర్భంగా ప్రభుత్వం ఐదుగురు మంత్రులతో ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీలో తాను ఒక సభ్యుడినని చెప్పారు. కమిటీ ద్వారా రానున్న రోజుల్లో యోగా అభ్యసన దిశగా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యోగా మాసోత్సవాల్లో ప్రజలు పాల్గొనాలని కోరారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనానికి యోగా ఆవశ్యకమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ నరసింహ కిశోర్,జేసీ చిన్న రాముడు, కమిషనర్ కేతన్ గార్గ్,అదనపు ఎస్పీ మురళీకృష్ణ,ఆర్డీవో కృష్ణ నాయక్, డీఎస్పీ భవ్య కిశోర్,సీపీవో ఎల్.అప్పలకొండ తదితరులు యోగాసనాలు వేశారు.


మంత్రి దుర్గేష్




కలెక్టర్


ఎస్పీ నరసింహ కిశోర్

ఉపయోగం : గౌతమి ఘాట్‌లో యోగాసనాలు వేసిన మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ ఇతర ఉద్యోగులు

డివిజన్ / ఎకరాలు	పెద్దాపురం	కాకినాడ	అమలాపురం	రాజమహేంద్రవరం
	2,268	553	795	412

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో భూదాన భూముల రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. భూమిపై హక్కు ఉన్నా ఆన్‌లైన్‌లో మార్పులు చేర్పులు జరగక..ఏ పథకాలు వర్తించక నానా తంటాలు పడుతున్నారు. అటు భూదాన బోర్డు పట్టించుకోక.. రెవెన్యూ అధికారులు సంబంధం లేదని వదిలేస్తుండడంతో నరకయాతన పడుతున్నారు. తమ సమస్య పరిష్కారానికి ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నారు.ఎప్పుడో తాతల పేరున, తండ్రుల పేరునా ఉన్న రికార్డులే నేటికి ఆన్‌లైన్‌లో దర్శనమిస్తుండడంతో వాటిని తమ పేరున బదిలీ చేయించుకోవడానికి కాళ్లరిగేలా తిరుగుతున్నారు.




భూదాన బోర్డు భూములు

భూ..తాన!

రైతుల పాలిట భూతంగా భూదాన భూములు

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూదాన యజ్ఞబోర్డు ఉండేది. ఇది భూదాన రైతులకు పట్టాలను మంజూరు చేసేది. ఈ బోర్డు నుంచి పట్టా తెచ్చుకున్న వారికి వారి పేరున అప్పట్లో ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాస్ పుస్తకాలను సైతం రెవెన్యూ అధికారులు మంజూరు చేసేవారు. ఆ తర్వాత భూదాన్ బోర్డును తొలగించడంతో గతంలో ఎవరైతే ఆన్‌లైన్‌లో ఉన్నారో వారి పేరునే నేటికీ ఆన్‌లైన్‌లో భూమి చూపిస్తోంది. వీరి వారసులు, వారి నుంచి కొనుగోలు చేసుకున్న రైతుల పేర్లు మాత్రం ఎన్నో ఏళ్లుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. దీంతో వీరికి ఏ పథకాలు వర్తించడం లేదు. తమ తండ్రి చనిపోవడంతో వారసుడిగా తమ పేరును ఆన్‌లైన్‌లో గుర్తించాలంటూ వేలాది మంది అన్నదాతలు ఉమ్మడి జిల్లాలో రెవెన్యూ అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రాలు అందించారు. అయినా ఇప్పటికీ ఫలితం ఉండడం లేదు. భూదాన బోర్డు నుంచి ఆ భూమి తమదేనంటూ పత్రం మంజూరు చేయించుకుంటే తప్పించి తాము ఏం చేయలేమని అధికారులు తెగేసి చెప్పేస్తున్నారు. చాలామంది రైతులకు అసలు భూదాన బోర్డు, రైతు చట్టాల పై అవగాహన లేదు.కొంత కాలంగా అధికారులు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటుచేసి భూసమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చారు. ఇవేవీ అన్నదాతల సమస్యలు పరిష్కరించలేదు. కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పలువురు రైతులు మాట్లాడుతూ పాతికేళ్ల నుంచీ తమ కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని కన్నీటి పర్యంతమవుతున్నారు.

రీ సర్వేలోనూ అంతే...

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో భూముల రీసర్వే జరుగుతోంది. రీసర్వే ద్వారా తమకు హక్కులు లభిస్తాయని, పాతికేళ్ల కింద ఉన్న పేర్లకు బదులు వారసులుగా తమ పేర్లు ఆన్‌లైన్ అవుతాయని అన్నదాతలు భావించారు. కానీ రీసర్వేలో సైతం అధికారులు ఆ భూములు పాత యజమాని పేరునే గుర్తిస్తున్నారు. అదే సమయంలో ప్రస్తుతం సాగులో ఉన్న రైతు పేర్లను ప్రస్తావిస్తూ భూదాన అధికారులకు పంపుతు న్నారు. ప్రస్తుత వారసులు తమ పేరున ఆన్‌లైన్ చేయాలని అర్జీలు ఇస్తున్నా భూదాన అధికారులు నిర్ణయం తీసుకోవాలని చెబుతున్నారు. దీంతో తమకు ఎప్పుడు హక్కులు వస్తాయో తెలియక వీరంతా దిగులు చెందుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భూదాన బోర్డు భూములను అప్పటి అధికార పార్టీ పెద్దలు కొందరు అడ్డగోలుగా తమ పేరున ఆన్‌లైన్ చేయించేసుకున్నారు. తమ పలుకుబడి ఉపయోగించుకున్నారు. సామాన్య రైతులు దిక్కుతోచని స్థితి ఎదుర్కొంటున్నారు. భూదాన బోర్డు భూములను పూర్వం నుంచీ సాగు చేసుకుంటున్న రైతులకు, వారి వారసులకు భూమిపై హక్కు కల్పించాలని అన్నదాతలు కోరుతున్నారు. ప్రస్తుతం పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌లో 2,268 ఎకరాలు, కాకినాడ డివిజన్‌లో 553, అమలాపురం డివిజన్‌లో 795, రాజమహేంద్రవరంలో 413 ఎకరాలు, రంపచోడవరం డివిజన్‌లో 179 ఎకరాలు, కొవ్వూరులో ఇదేవిధంగా భూదాన భూములు ఉన్నాయి. వీటిలో దాదాపు అన్నింటికి అప్పట్లో పట్టాలిచ్చేశారు. వీటిని అనుభవిస్తున్న రైతులకు సంబంధించి వారసులకు హక్కులు లేకపోవడం ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది.

వారసులకు హక్కుల్లేవ్..

గతంలో ప్రభుత్వాలు భూదాన భూములను రిజిస్ట్రేషన్ చేసుకునే వేసులు బాటును కల్పించగా 2000 సంవత్సరం నుంచి నిలిపివేశాయి. ఆ తర్వాత వారసులు వీటిని తమ పేరుపై మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నా కుదరడం లేదు. ఈ నేపథ్యంలో 4,211 ఎకరాల్లో పాతికేళ్ల కిందట రికార్డుల్లో ఉన్న రైతుల పేర్లే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. చనిపోయిన వారి స్థానంలో వారసుల పేర్లను సైతం తాజా రీసర్వేలోను గుర్తించడం లేదు. దీంతో వీరంతా తమ గోడు వినాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత ప్రభుత్వంలో కొందరు పెద్దలు మాత్రం భూదాన భూములను పరపతితో ఆన్‌లైన్ చేయించేసుకున్నారు.

- భూదాన్ భూముల అగచాట్లు
- హక్కు ఉన్నా పథకాలకు దూరం
- ఆన్‌లైన్‌లో మార్పులు చేర్పుల్లేవ్
- పాతికేళ్లుగా ఎదురుచూపులు
- ఉమ్మడి జిల్లాలో 4,211 ఎకరాలు
- అధికారులకు రైతుల మొర
- చనిపోయినా రికార్డుల్లోనే..
- రీసర్వేలోను అదే తీరు
- కళ్లెదుట భూమి..కాగితాల్లో లేదు

అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ల ద్వారా పదుల కొద్దీ ఎకరాల భూమిపై యాజమాన్య హక్కులు పొందారు. అప్పుడు ఇద్దరు కలెక్టర్లు అడ్డగోలుగా వ్యవహరించారు. పాతికేళ్ల కింద ఆక్రమించిన, కొనుగోలు చేసిన వాటిని ఇష్టానుసారం తమ పేరుపై బదిలీ చేయించేసుకుని హక్కులు పొందారు. కోనసీమ జిల్లా రామచంద్రపురం, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఉన్నట్టు సమాచారం. సామాన్య రైతుల గోడు మాత్రం ఎవరూ వినడం లేదు. 2000 ఏడాదికి ముందు కొనుగోలుచేసిన యజమానులు సైతం అర్జీలతో ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

పోస్టులు 1241
దరఖాస్తులు 63,004



- తూర్పున డీఎస్సీకి తీవ్ర పోటీ
- ఒక్కో ఉద్యోగానికి 50 మంది
- ఉమ్మడి జిల్లాలో పోస్టులు తక్కువ
- వెల్లువెత్తిన దరఖాస్తులు
- పరీక్షకు 38,617 మంది..
- జూన్ 6 నుంచి పరీక్షలు

కాకినాడ రూరల్, మే 21 (ఆంధ్రజ్యోతి) : డీఎస్సీకి దరఖాస్తులు పోటెత్తాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల డీఎస్సీ పోస్టులు భర్తీ చేయలేదు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ నిరుద్యోగులు లక్షలాదిగా పెరిగిపోయారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా డీఎస్సీకి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అన్ని మేనేజ్‌మెంట్లకు కలిపి 1241 పోస్టులుండగా, 63,004 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఒక్కో పోస్టుకు సగటున 50 దరఖాస్తులు రావడంతో అభ్యర్థుల మధ్య తీవ్రపోటీ నెలకొంది. కొలువు కొట్టాలంటే కష్టపడాల్సిందేనని నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు అనుకుంటున్నారు.

15తో ముగిసిన గడువు

డీఎస్సీ నోటిఫికేషన్‌కు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి 63,004 దరఖాస్తులు వచ్చాయి. 38,617 మంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకోగా 14,380 మంది పురుషులు, 24,237 మంది మహిళలు ఉన్నారు. దరఖాస్తుల నమోదులో మహిళలే టాప్‌గా ఉండడం విశేషం. కేటగిరీల వారీగా ఓసీ 5,120, బీసీ-ఏ 2,810, బీసీ-బీ 6,991, బీసీ-సీ 554, బీసీ-డీ 3,636, బీసీ-ఈ 568, ఎస్సీ గ్రేడ్-1 87, ఎస్సీ గ్రేడ్-2 2,572, ఎస్సీ గ్రేడ్-3 10,066, ఎస్టీ-6,213, ఈడబ్ల్యూఎస్ 3,782, అలాగే దివ్యాంగుల కేటగిరీ నుంచి వీఎచ్ 159, హెచ్ హెచ్ 36, ఓహెచ్ 847, ఎంఐ 6 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 15తో ముగిసింది. 20 నుంచి మాక్ టెస్టులు నిర్వహిస్తున్నారు. హాల్ టికెట్లను ఈనెల 30 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జూన్ 6 నుంచి జూలై 6 వరకూ ఆయా కేటగిరీల వారీగా సీబీటీ విధానంలో పరీక్షలు జరుగనున్నాయి. పరీక్షల నిర్వహణ అనంతరం ప్రాథమిక కీ విడుదల, అభ్యంతరాల స్వీకరణ, తుది కీ విడుదలచేసి మెరిట్ జాబితా ప్రకటించనున్నారు.

ఉద్యోగాల వివరాలివీ..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1,241 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీచేయనున్నారు. స్కూల్ అసిస్టెంట్ 608, పీఈటీలు 210, ఎస్జీటీ 423 పోస్టులు ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు తెలుగు 65,హిందీ 78, ఆంగ్లం 95, గణితం 64, ఫిజికల్ సైన్స్ 71, బయోలాజికల్ సైన్స్ 103, సోషల్ 132, వ్యాయామ విద్య 210 ఉద్యోగాలతోపాటు 423 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ ఉద్యోగాలు ఉన్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమకు సంబంధించి ఫిజికల్ సైన్స్ 3, బయోలాజికల్ సైన్స్ 4, స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య 1, ఎస్జీటీలు 104 మొత్తం 112 ఉద్యోగాలను భర్తీచేయనున్నారు. ప్రత్యేక విద్యకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 13 టీజీటీలు, 3 పీఈటీలు, 15 ఎస్జీటీలతో కలిపి 31 పోస్టులు భర్తీకానున్నాయి. జోన్ 2 (ఉమ్మడి తూర్పు, పశ్చిమ, కృష్ణా)కి సంబంధించి ఏపీఆర్ఎస్, ఏపీఎంఎస్, ఏపీఎస్‌డబ్ల్యూ, బీసీ, సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి పీజీటీ 49, టీజీటీ 272, పీడీ3, పీఈటీ 24లతో కలిపి మొత్తం 348 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీచేయనున్నారు. ఇక డీఎస్సీకి దరఖాస్తుచేసుకున్నవారిలో మహిళా అభ్యర్థులే ఎక్కువ.



3.35 లక్షల టన్నుల ధాన్యం సేకరణ

జేసీ చిన్నరాముడు

రాజమహేంద్రవరం, మే 21 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం సేకరణ వేగవంతం చేశామని జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు తెలిపారు. ఎక్కడా గింజ కూడా మిగలకుండా కొనుగోలు చేస్తామని తెలిపారు. ఇటీవల లక్ష్యం పూర్తి కావడంతో కొనుగోళ్లు నిలిపివేశారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ఈ మేరకు న్యాయం చేయాలంటూ రోడ్డెక్కారు. చాలా చోట్ల రహదారులు దిగ్బంధనం చేశారు.దీనిపై స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం పెంచారు. ఈ మేరకు కొనుగోళ్లు సాగు తున్నాయి.జిల్లాలో ఇప్పటి వరకూ 28,958 మంది రైతుల నుంచి 3,35,384.520 టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేశామని తెలిపారు. బుధవారం 1457.440 టన్నులు కొనుగోలు చేశామన్నారు. రూ.632.6 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని..ఇంకా రూ.139.48 కోట్లు జమ చేయాల్సి ఉందన్నారు.మరో వైపు అల్పపీడన ప్రభావం నేపథ్యంలో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు.చినుకులు పడితే పంట తడిచిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. చాలా చోట్ల కోతలు పూర్తయిపోవడంతో ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టారు. ఆయా ప్రాంతాల్లో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు.

ఇసుక చాలా ప్రమాదం.. ఎలా జారిపోతామో తెలియదు.. ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో అలాగే జరుగుతుంది. వాహనదారులు వెళుతూ వెళుతూ పడిపోతే ఆ వెనుక వచ్చే వాహనాలు వారిపైనుంచి వెళ్లిన సంఘటనలు ఇటీవల కోకొల్లలు.. ధవళేశ్వరంలో చూస్తే ఇటీవల ఒక కానిస్టేబుల్ కుమార్తెను బైక్‌పై ఎక్కించుకుని రోడ్డు పక్కగా వెళుతున్నాడు.. ఇసుకలో బైక్ టైర్ జారింది.. అంతే అతను వెళ్లి బస్ వెనుక చక్రాల కింద నలిగి మృతిచెందాడు.. మరో ఘటనలో ధవళేశ్వరం సాయిబాబా గుడి వద్ద ఒక యువకుడు ఇసుకలో జారిపడ్డాడు.. ఆ వెనుక వచ్చే లారీ అతని మీద నుంచి వెళ్లిపోవడంతో నుజ్జునుజ్జయిపోయాడు.. సీతానగరం మండలంలోనూ అలాగే జరిగింది. అయినా అధికారుల్లో మాత్రం చలనం లేదు.. చూస్తూ ఊరుకోవడం తప్ప.. లారీలను అదుపుచేసే చర్యలు మాత్రం కానరావడంలేదు.. దీంతో ఏ రోడ్డు చూసినా ఇసుక మయమే!


తస్మాత్ జాగ్రత్త : ధవళేశ్వరం క్యాయర్ బోర్డు వద్ద పరిస్థితి ఇది.. రాత్రి పగలు వేలాది వాహనాలు తిరుగుతుంటాయి.. అయినా ఇంతే.. ప్రస్తుతం వర్షం కురవడంతో వెళ్లే దారి కూడా బురదతో నిండిపోయింది..

జారిపోతున్నారు!

ధవళేశ్వరం/కొవ్వూరు,మే 21 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీలకు అడ్డూ అదుపూలేకుండా పో తోంది.. 40 టన్నుల లారీలపై కొండలా ఇసుక వేసుకుని రోడ్డంతా చిమ్ము కుంటూ వెళ్లిపోతున్నారు..అయినా అడిగే నాథుడు లేడు... టార్పాలిన్లు కప్పా లని నిబంధనలు ఉన్నా కనీసం పట్టించుకోవడంలేదు. అయినా ఆయా వాహనాలను ఆపి ఎక్కడా కేసులు నమోదు చేసిన ఘటనలూ లేవు. దీంతో ఆయా వాహనాల డ్రైవర్లు రెచ్చిపోతున్నారు.లారీ కేబిన్లపై సైతం ఇసుక వేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసు కోవచ్చు. జిల్లాలో ధవళేశ్వరం గాయత్రీ రేవు నుంచి యథేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతోంది. ఆ రేవు దిగువ భాగంలో అటు రాజ మహేం ద్రవరం ఇటు ధవళేశ్వరం వైపునకు వెళ్లేందుకు మార్గం ఉంటుంది. భారీ ఇసుక లోడుతో దిగిన లారీలు ఇసుకను రోడ్డుపై చిమ్ముకుంటూ వెళుతు న్నాయి. గాయత్రి ర్యాంపు దిగువభాగంలో అయితే కిలోమీటర్ల లెక్కన ఇసుక పేరుకుపోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. క్యాయర్‌బోర్డు నుంచి కాటన్ బ్యారేజ్ వరకు రోడ్డుకు ఇరుపైపులా సుమారు 4 అడుగుల మేర ఇసుక పోగుబడి ఉండడంతో రద్దీ సమయంలో ద్విచక్రవాహనదారులు ప్రయాణించడం కష్టంగా మారింది. ఇసుకలో తరచూ ద్విచక్రవాహనదారులు జారి పడిపోతున్నారు. ధవళేశ్వరం సెంటర్, బొమ్మూరు సెంటర్, ఐఎల్‌టీడీ ఫ్లయ్ ఓవర్, రైతు బజార్ ఇలా ఎక్కడపడితే అక్కడ రోడ్లపై ఇసుక పేరుకుపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. జాతీయ రహదారిపై సైతం ఇసుక మేటలు కనిపిస్తున్నాయి. కొవ్వూరు వైపు ఇదే పరిస్థితి ఉంది. కొవ్వూరు గోష్పాదక్షేత్రం, వాడపల్లి ర్యాంపు, తాళ్లపూడి వైపు ఎక్కడపడితే అక్కడ ఇసుక రోడ్లపై పేరుకుపోయింది. కడియం మండలం బుర్రిలంక ర్యాంపు వద్ద జాతీయరహదారిపై ఇసుక పోగుబడిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణా వాహనాలపై కఠినంగా వ్యవహరించాల్సి ఉంది.

- రహదారులపై ఇసుక మేటలు
- ప్రమాదాలకు గురవుతున్న జనం
- లారీలపై పరిమితి మించి తరలింపు
- ధవళేశ్వరం, కొవ్వూరులో ఇంతే
- నిబంధనలు గాలికొదిలేసిన వైనం
- పట్టని అధికార గణం


రోడ్డా.. గోదారా : ధవళేశ్వరం రోడ్డుపై ఇసుక

రోడ్డుంతా ఇసుకే: కొవ్వూరు గోష్పాదక్షేత్రం వద్ద ఇలా..


కుచించుకుపోయిన రోడ్డు : రాజమహేంద్రవరం - ధవళేశ్వరం రహదారిపై అటూ ఇటూ పేరుకుపోయిన ఇసుక.. కి.మీ లెక్కన ఇంతే.

నాబార్డు డీడీఎంగా చక్రధర్ బాధ్యతల స్వీకరణ




రాజమహేంద్రవరం, మే 21 (ఆంధ్రజ్యోతి): నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ (డీడీఎం)గా చక్రధర్ రావూరి బుధవారం బాధ్య తలు స్వీకరించారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టర్ ప్రశాంతిని మర్యాద పూర్వకంగా కలి శారు.ఇప్పటి వరకూ జిల్లాలో డీడీఎంగా వ్యవహరించిన డా.వైఎస్.నాయుడు కాకి నాడ,కోనసీమ జిల్లాల ఏజీఎంగా ఉద్యోగోన్నతిపై వెళ్లిన విషయం తెలిసిందే.



చినుకులు పడినా.. తప్పని ఉక్కబోత

రాజమహేంద్రవరం, మే 21 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో బుధవారం 189 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అనపర్తిలో గరిష్ఠంగా 25.4మిమీ.. రాజమహేంద్రవరం అర్బన్‌లో కనిష్ఠంగా 2.4 మి.మీ వర్షం కురిసింది. జిల్లాలో బుధవారం తెల్లవారుజాము నుంచే వర్షం ప్రారంభమైంది.అయితే రాజ మహేంద్రవరం సిటీతో పాటు చాలా ప్రాంతాల్లో అరగంటకే సద్దుమణిగింది. ఉష్ణోగ్రతలు పెద్దగా లేనప్పటికీ గాలిలో తేమశాతం పడిపోవడంతో రోజంతా ఉక్కబోతతో జనం ఇబ్బంది పడ్డారు.



కూరగాయలతో జీవ వైవిధ్యం

వెజిటబుల్ కార్వింగ్ కళతో తయారుచేసిన గోవిందరాజులు మాస్టారు



గొల్లప్రోలు రూరల్, మే 21 (ఆంధ్రజ్యోతి): జీవ వైవిధ్యం గురించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు వెజిటబుల్ కార్వింగ్ కళ ద్వారా కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తి మండల పరిషత్ స్కూలు జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు తయారుచేసిన అంశాలు ఆకట్టుకుంటున్నాయి. ఆయన కాయగూరలపై రకరకాల జంతువులు, చెట్లను చెక్కారు. కాకరకాయలతో కప్ప, మొసలి, గుమ్మడికాయతో సముద్రపు గుర్రం, చేప, క్యారెట్‌లతో జాతీయ పక్షి నెమలి, తాబేలు, చెట్లు తయారు చేశారు. గురువారం అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వీటిని తయారు చేసినట్టు గోవిందరాజులు చెప్పారు.



వెజిటబుల్ కార్వింగ్‌తో చెక్కిన ఆకృతులను చూపుతున్న ఉపాధ్యాయుడు గోవిందరాజులు

చిత్ర వైవిధ్యం...



అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట సత్య ఆర్ట్ అకాడమీ విద్యార్థులు ముఖేష్, చక్రి, గౌతమ్ గీసిన పలు చిత్రాలు ఆలోచింపజేస్తున్నాయి. గురువారం జరిగే కార్యక్రమంలో వీటిని ప్రదర్శిస్తామని డ్రాయింగ్ టీచర్ మందపల్లి సత్యానందం చెప్పారు.

- మండపేట

కూత కోత



- రోజుకు ఐదు స్పెషల్ రైళ్లు
- ప్రతిరోజూ పలు రైళ్లు రద్దు
- ఎటెళ్లాలన్నా విపరీతమైన రద్దీ
- ఉమ్మడి జిల్లా ప్రయాణికులకు వేసవి సెలవుల్లో నరకమే

వెయింటింగ్ లిస్ట్ 210

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

రైల్వే తీరు చిత్రంగా ఉంది. ఓవైపు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామంటూ.. మరోవైపు నడుస్తున్న రైళ్లను రద్దు చేస్తోంది. దీంతో ప్రత్యేక రైళ్లలో కూడా బెర్తులు దొరక్క ఉమ్మడి తూర్పు గోదావరి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వేసవి సెలవులు మరో 20 రోజుల్లో ముగుస్తాయి. దీంతో ఇప్పటికే సెలవులకు చుట్టాల ఇళ్లకు, విహారానికి వెళ్లిన వాళ్లు ఇంటి ముఖం పట్టగా.. ఇప్పుడు సెలవులకు ఊరు విడిచి వెళ్లే వారూ ఉన్నారు. ఈ ప్రయాణికులతో రద్దీ ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ వైపు ప్రయాణాలు అధికంగా ఉన్నాయి. దీంతో పాటు బెంగళూరు కూడా ఎక్కువగా వెళ్తున్నారు. కేరళ, తమిళనాడు విహారానికి వెళ్లే వారికి రైళ్లలో ప్రస్తుతం బెర్తులు దొరకడం ఇబ్బంది అవుతోంది. రాజమహేంద్రవరం, కాకినాడ రైల్వే స్టేషన్ల గుండా సాధారణ రోజుల్లో రోజుకు సరాసరిన 50వేల మంది దాకా రాకపోకలు సాగిస్తుంటారు. వేసవి సెలవుల్లో ఆ రద్దీ మరో అంత ఉంటుంది. దీనికి అనుగుణంగా రైళ్లు లేకపోవడం, ఇంటర్ సిటీలు వేయడానికి రైల్వేకు నిబంధనాలు అడ్డువస్తుండడంతో ప్రయాణికులు అవస్థ పడుతున్నారు. అసోం, బెంగాల్, ఉత్తరాఖండ్, ఒడిశా వైపు నుంచి వచ్చే రైళ్లలో కాలుపెట్టడానికి కూడా వీలుండట్లేదు. లేదు. గౌతమి మినహా హైదరాబాద్‌కి ఏ రైలులోనూ ఉమ్మడి 'తూర్పు' ప్రయాణికులకు కోటా ఉండదు. దీంతో రాజమండ్రి నుంచి ప్రారంభమయ్యేలా రైళ్లు నడపాలనే డిమాండ్ పెరుగుతోంది. ఇక్కడి నుంచి వందే భారత్ ప్రకటించినా ఎప్పుడు పట్టాలెక్కుతుందో గుట్టుచప్పుడు కాకుండా ఉంది.

కాకినాడ, కోనసీమ, మన్యం, తూర్పు గోదావరి.. నాలుగు జిల్లాలకు గేట్‌వే వంటి రాజమండ్రి రైల్వే స్టేషను ద్వారా హైదరాబాద్, బెంగళూరులకు ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. ప్రతిరోజూ హైదరాబాద్‌కి సుమారు 18 రైళ్లు నడుస్తుండగా.. వాటిలో 10 నిత్యం రాకపోకలు సాగిస్తాయి. కాకినాడ నుంచి గౌతమి రోజూ ఉండగా.. రోజూ ఒకట్రెండు వారాంతపు రైళ్లు ఉంటాయి. వేసవి రద్దీ క్లియర్ చేయడానికంటూ పలు స్పెషల్ రైళ్లను నడుపుతున్నారు. అయితే అవి సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించేవి కావడంతో ఈ ప్రాంతం వాళ్లకు ఎలాంటి ఉపయోగమూ ఉండట్లేదు.

ఉదాహరణకు ప్రతి గురువారం నహర్‌లగూన్ (రాజస్థాన్)-చర్లపల్లి, కటక్ (భువనేశ్వర్)-సికింద్రాబాద్ రైళ్లు నడుస్తున్నాయి. వీటిలో ఎక్కడానికి కూడా వీలుండదు. రాజమండ్రి నుంచి హైదరాబాద్‌కి వందే భారత్‌కి స్లీపర్ క్లాస్ 1425, ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ 2535 ఉన్నా వెయిటింగ్ లిస్టే. గరీబ్‌రథ్‌కి జూన్ 8 వరకూ ఖాళీల్లేవు. ప్రతి గురువారం నడిచే విశాఖ-శిరిడికి జూన్ 5 వరకు, ఫలక్‌నుమా జూన్ 12, విశాఖ-మహబూబ్‌నగర్ జూన్ 10, గోదావరికి జూన్ 11, గౌతమికి జూన్ 10 వరకు స్లీపర్ రిజర్వేషన్లు లేవు. ఏసీ క్లాసుల పరిస్థితి కూడా అలాగే ఉంది. కోకనాడ, జన్మభూమికి కూడా అదే పరిస్థితి ఉంది.

బెంగళూరు రైలులో వెళ్లాలంటే తత్కాల్ దొరికితే అదృష్టమే. స్లీపర్ సాధారణ రిజర్వేషన్లు చూస్తే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కి 23న వెయిటింగ్ లిస్టు 210, శేషాద్రికి 132 ఉంది. జూన్ 25 వరకు స్లీపర్ ఖాళీ లేవు. గురువారం నడిచే అంగ ఎక్స్‌ప్రెస్‌కి వెయిటింగ్ లిస్టు చూపెడుతుండగా.. హౌరా-బెంగళూరు రైలు జూన్ 2 వరకూ రిగ్రేట్ చెప్పేసింది. బెంగళూరుకు రోజుకు నాలుగైదు రైళ్లు నడుస్తుండగా.. వాటిలో మూడు మాత్రమే నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి.

● అవి వేసి.. ఇవి రద్దు

ఆపరేషనల్, మెయింటెన్స్ ఇలా రకరకాల కారణాలతో తరచుగా రైళ్లను రద్దు చేస్తున్నారు. రైళ్లు ఆలస్యంగా నడవడం పరిపాటే. అయితే ఇప్పుడు రైలు వచ్చి మనం ఎక్కి గమ్యానికి చేరితే చేరినట్లుగా పరిస్థితి ఉంది. సమయ పాలన తర్వాత సంగతి.. ఏ రైలు ఎన్ని గంటలకు వస్తుందో, రద్దు అవుతుందో తెలియని దుస్థితి నెలకొంది. రైళ్లను ప్రయాణ సమయానికి రెండు, మూడు రోజుల ముందు కూడా రద్దు చేసేస్తుండడంతో టూర్ ప్లాన్ అంతా నాశనం అవుతోందని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక రైళ్లు వేశామని చెప్తున్న రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేస్తుండడంతో ప్రత్యేక రైళ్లు నడుపుతున్న ఫలితం ఉండడం లేదు. కాకినాడ నుంచి అసలు ప్రత్యేక రైళ్లే లేవు. సామర్లకోట, రాజమండ్రి వచ్చి ఎక్కాల్సిందే.

తాజాగా ఈ నెల 22న 02863 సంత్రాగచి-యశ్వంత్‌పూర్, 23న 22817 హౌరా-మైసూరు, 23న 22850 సికింద్రాబాద్-షాలిమార్, 24న 02864 యశ్వంత్‌పూర్-సంత్రాగచి, 25న 22818 మైసూరు-హౌరా రైళ్లను రద్దు చేసేసింది. దీంతో ఈ రద్దీ అంతా ప్రత్యేక, రోజువారీ, వారాంతపు రైళ్లపై పడనుంది.

● పుణ్యక్షేత్రాలకు వెళ్లాలన్నా....

వేసవి సెలవుల్లో విహారం కంటే ఉమ్మడి తూర్పు గోదావరి నుంచి ఎక్కువగా పుణ్య క్షేత్రాలకు వెళుతుంటారు. ఒడిశాలోని పూరి, కోణార్క్, తమిళనాడులో మదురై, తంజా వూరు, కుంభకోణం, కన్యాకుమారి, కేరళలోని తిరువనంతపురం, మహారాష్ట్రలోని శిరిడికి ఎక్కువగా ప్రయాణాలు ఉంటాయి. కానీ రెండు నెలల ముందు రిజర్వేషన్లు చేయించుకుంటే పర్వాలేదు. కానీ ఇప్పటికి ఇప్పుడు కావాలంటే ఎంతమాత్రం దొరికే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లు నడిపితే కాస్త ఊరటగా ఉంటుందని ప్రయాణికులు చెప్తున్నారు. మూడు జిల్లాల ఎంపీలు కల్పించుకోవాలని వారు కోరుతున్నారు.





హతియా-బెంగళూరు ట్రైన్‌లో కిక్కిరిసిన ప్రయాణికులు

జన సాధారణ్ రైళ్లు ఉన్నాయని రైల్వే శాఖ చెప్తున్నా... అవి గువాహటి, హౌరా వంటి సుదూర ప్రాంతాల నుంచి ఉండడంతో అక్కడే బోగీలు నిండిపోతాయి. ఈ ప్రాంతం వాళ్లకు వాటితో ఎలాంటి ఉపయోగమూ లేదు. చెన్నైకి టాటా, ధన్‌బాద్, పురూలియా, న్యూతిన్సూకియా, షాలిమార్ (కోరమాండల్), హౌరా, భువనేశ్వర్ నుంచి రైళ్లు ఉన్నాయి. హౌరా-కన్యాకుమారి, భువనేశ్వర్-పుదుచ్చేరి, ముజఫర్‌పూర్-జోలార్‌పేట్ వరకు వారానికి ఒకసారి, సిల్చార్-కోయంబత్తూరు, భువనేశ్వర్-చెన్నై, జసిద్-తాంబరం (గురు), ఖరగ్‌పూర్-విల్లుపురం, భువనేశ్వర్-రామేశ్వరం, విశాఖ-చెన్నై (శుక్ర), హౌరా-తిరుచురాపల్లి (సోమ,శుక్ర) గువాహటి నుంచి మూడు రోజులు జోలార్‌పేట్ వరకు, షాలిమార్-త్రివేండ్రం (మంగళ, బుధ) ఉన్నాయి. సంత్రాగచి-చెన్నై ఏసీ ఎక్స్‌ప్రెస్ బుధ, శనివారాల్లో నడుస్తోంది. వీటిలో బెర్తులు దొరకాలంటే అదృష్టాన్ని నమ్ముకోవాల్సిందే. కాకినాడ నుంచి చెన్నైకి వారానికి మూడు రోజులు తాంబరం ఎక్స్‌ప్రెస్, మరో మూడు రోజులు సర్కార్ ఉన్నాయి. కానీ వీటికీ రిజర్వేషను వెయిటింగ్ లిస్టులోకి వెళ్లిపోయింది.

నాటక రంగాభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుంది

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- ఘనంగా ప్రారంభమైన మూలారెడ్డి పరిషత్ నాటిక పోటీలు



రామవరంలో జాతీయస్థాయి నాటిక పోటీలను ప్రారంభించి మూలారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి కందుల దుర్గేష్



ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

అనపర్తి, మే 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నాటిక రంగాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గంలో మంత్రిగా పనిచేయడం తన అదృష్టమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం రాత్రి అనపర్తి మండలం రామవరంలో నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ 36వ జాతీయస్థాయి సాంఘిక నాటికల పోటీలను మంత్రి దుర్గేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిషత్ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిషత్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన నాటిక పోటీల ప్రారంభసభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నంది నాటకోత్సవాలను పునఃప్రారంభించి అనేకమంది కళాకారులను సత్కరించామన్నారు. నాటక రంగం అంతరించి పోలేదని కళ బ్రతికే ఉందని ప్రోత్సాహమే కరువైందన్నారు. కళాకారులకు అందించే పింఛన్లను సైతం వైసీపీ ప్రభు త్వం నిలిపివేసి కళాకారులకు తీరని అన్యాయం చేసిందన్నారు. నాటక రంగానికి వైభవం తీసుకువచ్చే విధంగా పరిషత్‌లకు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ ఏడాది నవంబరులో నంది అవార్డుల ప్రధానోత్సవం జరుగుతుందని అన్నారు. తండ్రి ఆశయాన్ని నిలిపేందుకు పరిషత్‌ను తన భుజస్కందాలపై వేసుకు ని పరిషత్‌ను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందనీయుడని అన్నారు. రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కళలను బ్రతికించాలన్న మూలారెడ్డి సంకల్పాన్ని వారసత్వంగా తీసుకుని ఓ వైపు ప్రజాసేవ మరోవైపు కళాసేవ చేస్తున్న రామకృష్ణారెడ్డికి కళామతల్లి ఆశీస్సులు మెండుగా ఉంటాయని అన్నారు. ఈ పరిషత్ శత వార్షికోత్సవాలు దిగ్విజయంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. సినీ నటుడు గౌతమ్‌రాజు మాట్లాడుతూ గోదావరి తల్లి ఎందరో కళాకారులను, కళా పోషకులను అందించిందని పరిషత్ ఏర్పాటు ద్వారా ఎంతో మంది కళాకారుల అభ్యున్నతికి పాటు పడిన నల్లమిల్లి కుటుంబ సేవలు కళాకారులు మరచి పోలేరన్నారు. అదే విధంగా అభినయ నాటిక పరిషత్ అధ్యక్షుడు అభినయ శ్రీనివాస్, రాష్ట్ర పరిషత్ నిర్వాహకుల సమాఖ్య అధ్యక్షుడు బుద్దాల వెంకటరామారావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు ప్రసంగించి పరిషత్‌ను కొనియాడారు. పరిషత్ అధ్యక్షుడు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి మూలారెడ్డికి నాటక రంగంపై ఉన్న ప్రేమతో పరిషత్‌ను ప్రారంభించారని ఆయన ఆశయ సాధన కోసం పరిషత్‌ను ముందుకు తీసుకువెళతానని అన్నారు. ఈ సందర్భంగా మీడియా రంగం ద్వారా సేవలందిస్తున్న మహా న్యూస్ ఎండీ మారెళ్ళ వంశీకృష్ణను ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మేడపాటి రామలింగారెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, నల్లమిల్లి అభిమానులు పాల్గొన్నారు.

ఏపీఈఏపీ సెట్ ఇంజనీరింగ్ పరీక్షలు ప్రారంభం

- ఉమ్మడి జిల్లాలోని 9 కేంద్రాల్లో 96.25 శాతం హాజరు నమోదు

జేఎన్టీయూకే, మే 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా కాకినాడ జేఎన్టీయూ ఆధ్వర్యంలో ఏపీఈ ఏపీసెట్-2025 ఇంజనీరింగ్ ఆన్‌లైన్ ప్రవేశపరీక్షలు బుధవారం కాకినాడ, తూర్పుగోదావరి, డా క్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో ప్రశాంతంగా జరిగాయని కన్వీనర్ వీవీ సుబ్బారావు తెలిపారు. మూడు జిల్లాల్లో ని 9 కేంద్రాల్లో రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించామన్నారు. సీబీ ఎస్ఈ, ఐసీఎస్ ఈ, ఏపీబీఎస్ఎస్ ద్వారా ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు ఏపీఈఏపీసెట్ వెబ్‌సైట్‌లో డిక్లరేషన్ ఫారంలో తమ మార్కులను ఎంట ర్‌చేస్తే ర్యాంకులు కేటాయిస్తామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షల ప్రాథమిక 'కీ'ని ముందుగా షెడ్యూల్‌లో ప్రకటించినట్టు కాకుండా ఈనెల 27వ తేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తామన్నారు. కాకినాడ జిల్లాలోని 5కేంద్రాల్లో ఉదయం సెషన్‌లో 888 మంది విదార్థులకు 851మంది హాజరు కాగా 37 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన ఇంజనీరింగ్ పరీక్షకు 895మంది విదార్థులకు 868 మంది హాజరు కాగా 27మంది రాయలేదు. రెండు సెషన్లకు కలిపి 96.41శాతం హాజరు నమోదైంది. తూర్పుగోదావరి జిల్లాలోని రెండు కేంద్రాల్లో రెండుసె షన్లకు కలిపి మొత్తం 1000మంది విద్యార్థులకు 967 మంది హాజరుకాగా 33మంది గైర్హాజరయ్యారు. 96.70 శాతం హాజరు నమోదైంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లాలోని రెండు కేంద్రాల్లో రెండు సెషన్లలో 806మంది విద్యార్థులకు 771మంది హాజరుకాగా 35మంది పరీక్ష రాయలేదు. మొత్తం 95.66శాతం విద్యార్థులు హాజరయ్యారు. ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు ఈనెల 27వ తేదీ వరకు కొనసాగుతాయని కన్వీనర్ చెప్పారు.

ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో
కస్టమ్స్ కమిషనర్ పూజలు

ద్రాక్షారామ, మే 21(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని బుధవారం కస్టమ్స్ కమిషనర్ రమేష్‌కుమార్ రామన్ బుధవారం సతీసమేతంగా దర్శించుకున్నారు. రమేష్‌కుమార్ రామన్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగత ం పలికారు. భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దర్శన అనంతరం నంది మండపంలో వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు.



భీమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న కస్టమ్స్ కమిషనర్ దంపతులు



తిరంగా యాత్రలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు

పిఠాపురంలో తిరంగా ర్యాలీ

- మాజీ సైనికులకు సత్కారం

పిఠాపురం, మే 21 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌తో మన సైనిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కాకినాడ జిల్లా పిఠాపురంలో బుధవారం సాయంత్రం తిరంగా ర్యాలీ నిర్వహించారు. పాదగయ సెంటరువద్ద ప్రారంభ మైనయాత్ర కోటగుమ్మం, మెయిన్‌రోడ్డు, ఉప్పాడ సెంటరు వరకు సాగింది. అక్కడ దేశానికి సేవలు అందించిన మాజీ సైనికులను నాయకులు సత్కరించారు. ఆపరేషన్ సిందూర్ విజయం మన సైనికుల వీరత్వానికి, మనదేశ సార్వభౌమాధికారానికి నిదర్శనమని నాయకులు కొనియాడారు. ర్యాలీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గండి కొండలరావు, దాట్ల వెంకట సూర్యనారాయణరాజు, వీహెచ్‌పీ నా యకులు డి.వెంకటేశ్వరరావు, సురేంద్ర దత్తు, బీజేపీ, జనసేన నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకన్న ఆభరణాలు తనిఖీ

- బంగారం సుమారు రూ.6కోట్లు, వెండి రూ.2కోట్లు నిర్ధారణ



వెంకన్న ఆలయంలో స్వామివారి ఆభరణాలు తనిఖీ చేస్తున్న దృశ్యం

ఆత్రేయపురం, మే21(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం దేవాదాయ, ధర్మాదాయశాఖ తనిఖీ అధికారి జేవీవో వి.పల్లంరాజు స్వామివారి ఆభరణాలను తనిఖీ చేశారు. వెండి, బంగారు ఆభరణాలను తన సిబ్బందితో లెక్కించారు. ఇప్పటివరకూ స్వామివారికి 163 బంగారు ఆభరణాలు, 303 వెండి ఆభరణాలు ఉన్నట్లు నిర్ధారించారు. బంగారం 7కేజీల 421 గ్రాముల 162మి.లి.గ్రా వీటి విలువ సుమారు రూ.6 కోట్లు, వెండివస్తువులు 183కేజీ339గ్రా 808 మి.లి.గ్రాలు సుమారు రూ.2కోట్లుగా అంచనా వేశారు. ఉదయం నుంచి రాత్రి వరకూ స్వామివారి ఆభరణములు తనిఖీ అధికారులు లెక్కించారు. స్వామివారి వెండి, బంగారు వస్తువులకు ఇన్సూరెన్స్ చేసినట్లు ఆలయ ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. వస్తువులు లాకర్లలో భద్రపరచనున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ప్రారంభం

కాకినాడరూరల్, మే 21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రభుత్వ, జడ్పీ, మున్సిపల్, కార్పొరేషన్లలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ల బదిలీల ప్రక్రియ బుధవారం ప్రారంభమైందని కాకినాడజిల్లా డీఈవో పి.రమేష్ తెలిపారు. ఐదేళ్లు సర్వీస్ పూర్తిచేసిన హెచ్‌ఎంలు, ఎనిమిదేళ్లు సర్వీస్ పూర్తిచేసిన స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు తప్పనిసరిగా బదిలీలకు అర్హులన్నారు. అభ్యర్థన బదిలీకోసం ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అనంతరం ఉద్యోగోన్నతుల ప్రక్రియ నిర్వహిస్తామని డీఈవో చెప్పారు.

బ్యారేజ్..డామేజ్!

- అస్తవ్యస్తంగా కాటన్ బ్యారేజీ నిర్వహణ
- వెలగని విద్యుత్ దీపాలు
- పెరిగిపోయిన పిచ్చిమొక్కలతో బీటలు
- రహదారిపై గోతులతో ప్రజలకు పాట్లు



పిచ్చిమొక్కలు పెరగడంతో బీటలు వారుతున్న దృశ్యం

బొబ్బర్లంక మెగా వాటర్ ప్రాజెక్టు రహదారిపై గోతులు

బ్యారేజీపై విద్యుత్ దీపాలు వెలగక అంధకారం

బ్యారేజీపై లైట్లు ఊడిపోయి దర్శనమిస్తున్న స్తంభం

ఆత్రేయపురం, మే 21(ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి జిల్లాలకు వారధిగా ఉన్న కాటన్ బ్యారేజీ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. సర్ఆర్థర్ కాటన్ బ్యారేజీ నిర్మించి ఉభయగోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేశారు. కానీ దీని నిర్వహణ పట్టించుకోకపోవడంతో మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పిచ్చి మొక్కలు పెరిగిపోయి బీటలు వారుతుంది. వీటిని తొలగించే నాథుడు కరువయ్యాడు. బ్యారేజీ పొడవునా విద్యుత్ దీపాలు వెలగక రాత్రి వేళల్లో ప్రయాణికులు పడరానిపాట్లు పడుతున్నారు. చిమ్మచీకటిలో వెళ్తూ అవస్థలు పడుతున్నారు. ఈ బ్యారేజీ తూర్పుగోదావరి జిల్లా, కోనసీమ జిల్లా పరిధిలోకి విస్తరించి ఉంది. గత ప్రభుత్వ హయాంలో బ్యారేజీ రహదారి అధ్వానంగా మారింది. ప్రయాణం నరకప్రాయంగా ఉండడంతో కూటమి ప్రభుత్వం రహదారిని నిర్మించింది. అయితే ఏడాది గడవకుండానే బొబ్బర్లంక మెగా ప్రాజెక్టు వద్ద రహదారిపై గోతులు ఏర్పడ్డాయి. వాటిల్లో వర్షాలకు నీళ్లు ఉండిపోయి మరింత పెద్దగా మారుతున్నాయి. ఇరిగేషన్ సిబ్బంది నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో బ్యారేజీ అధ్వాన స్థితికి చేరుకుంది. బ్యారేజీ అందాలను తిలకించేందుకు నిత్యం పర్యాటకులు సందర్శిస్తుంటారు. చరిత్ర గల బ్యారేజీ మనుగడను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సత్యదేవుడి హుండీల ఆదాయం రూ.1.55 కోట్లు



భక్తులు సమర్పించిన కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

అన్నవరం, మే 21 (ఆంధ్రజ్యోతి): రత్నగిరి వాసుడైన సత్యదేవుడికి భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించగా రూ.1,55,04,639 నగదు, 48 గ్రాముల బంగారం, 730 గ్రాముల వెండి సమకూరాయి. వీటితోపాటుగా యూఎస్ఏకు చెందిన 184 డాలర్లు, యుఏఈ 25 దిరహమ్స్, కెనడా 15తో పాటుగా పలుదేశాల కరెన్సీని భక్తులు హుండీలలో వేశారు. హుండీ లెక్కింపును ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్ పర్యవేక్షించగా సిబ్బంది, సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు. 26 రోజులకు ఈ ఆదాయం లభించగా సరాసరి రోజుకు రూ.5.96 లక్షలు భక్తులు హుండీలలో కానుకల రూపంలో సమర్పించారు.

కాపవరంలో డీఎల్‌పీవో నాగలత విచారణ

బిక్కవోలు, మే 21 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా కాపవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి సర్పంచ్ వేధిస్తున్నాడంటూ ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం డివిజినల్ పంచాయితీ అధికారి నాగలత బుధవారం విచారణ చేపట్టారు. కాపవరం పంచాయితీలో సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులను విచారించారు. ఆమె వెంట డిప్యూటీ ఎంపీడీవో జాన్‌మిల్టన్ ఉన్నారు.



కాపవరం పంచాయితీలో వార్డు సభ్యులను విచారిస్తున్న డీఎల్‌పీవో నాగలత

పుష్కరాలకు వెళ్లొస్తూ తిరిగిరాని లోకాలకు..



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

లారీ ఢీకొని తల్లికొడుకు మృతి

మరో నలుగురికి తీవ్రగాయాలు

కొత్తగూడెంలో ఘటన, మృతులది కోనసీమ జిల్లా



మృతిచెందిన కనకదుర్గ, వెంకటరత్నం (ఫైల్‌ఫొటోలు)

అంబాజీపేట, మే 21 (ఆంధ్రజ్యోతి): కుటుంబ సభ్యులతో ఎంతో ఆనందంగా కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వెళ్లి భద్రాచలంలో దైవ దర్శనం చేసుకుని తిరిగి వస్తున్న ఓ కుటుంబాన్ని మృత్యువు కబళించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం చిరతపూడి గ్రామానికి చెందిన మామిడిశెట్టి వెంకటపతి(ముసలయ్య), భార్య కనకదుర్గ(54), కుమారుడు వెంకటరత్నం(32), కోడలు జ్యోతి స్వరూప, మనమలు దీక్షిత, చేతన్లు ఈనెల 19వ తేదీన రాత్రి తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం పుష్కరాలకు కారులో వెళ్లారు. పుష్కరాల్లో స్నానం చేసి 20వ తేదీన భద్రాచలం రాములవారి దర్శనానికి వెళ్లారు. అనంతరం 20వ తేదీన రాత్రి ఇంటికి తిరిగి వస్తుండగా కొత్తగూడెం వద్దకు వచ్చేసరికి బొగ్గు లోడులారీతో వస్తున్న లారీ కారును బలంగా ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న కనకదుర్గ, వెంకటరత్నం అక్కడికక్కడే మృతిచెందారు. వెంకటపతి, జ్యోతిస్వరూప, దీక్షిత, చేతన్లకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను విజయవాడలో ఓ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. దీంతో చిరతపూడి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకటరత్నం ఐదు రాష్ట్రాల్లో మెటల్‌ఎన్డీపీ అండ్ ఇన్‌స్పెక్షన్ సర్వీసు పార్టనర్‌గా ఉన్నారు. అందరితో కలిసిమెలిసి ఉంటూ ఆప్యాయంగా పలకరించే వెంకటరత్నం మృతిని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. కనకదుర్గ, వెంకటరత్నం మృతదేహాలను చిరతపూడి తీసుకువచ్చారు. వారి మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేసి కుటుంబసభ్యులను ఓదార్చారు.

కోనసీమలో 3వేల సీసీ కెమెరాలు

- మహిళలపై జరిగే నేరాలను గుర్తించడానికి 6 జిల్లాల్లో ప్రత్యేక టీములు
- ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఐజీ



మలికిపురంలో విలేకర్లతో మాట్లాడుతున్న ఐజీ అశోక్‌కుమార్

మలికిపురం, మే 21(ఆంధ్రజ్యోతి): నేరాల అదుపునకు పోలీసులు నూతన టెక్నాలజీని ఉపయోగించి చాలా ఫలితాలు సాధించినట్టు ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ముఖ్య కూడళ్లలో ఇప్పటికే 3వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. బుధవారం మలికిపురం పోలీసుస్టేషన్ సందర్శనకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. నేరాల దర్యాప్తు, పరిశోధనలలో కెమెరాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయన్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన నేరాలు, దొంగతనాలను, నేరస్తులను గుర్తించడానికి సీసీ కెమెరాలు చాలా దోహదపడ్డాయన్నారు. పలు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, వర్తక సంఘాలు, దాతలు ముందుకు వస్తున్నారని ప్రసంశించారు. గ్రామాల్లో నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసుకునేవారు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. మలికిపురం పోలీసుస్టేషన్ పరిధిలో క్రైమ్ రేటు తక్కువగా ఉందన్నారు. సీసీ కెమెరాల ద్వారా అమలాపురం వంటి ప్రాంతాల్లో దేవాలయాల్లో దోపిడీలు చేసినా శ్రీకాకుళం గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. జిల్లాలో గంజాయి నేరాలు తగ్గాయని, ఈ కేసుల్లో పాత నేరస్తులపై నిఘా ఉంచి కట్టడి చేస్తున్నామని వీటి కోసం ఈగల్ బృందాలు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. గల్ఫ్ వెళ్లేవారు ఈ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటున్నారని, మోసాలకు గురవుతున్నారని, లైసెన్సు కలిగిన ఏజెంట్ల ద్వారా విదేశాలకు వెళ్లేలా అవగాహన కల్పిద్దామన్నారు. మహిళలపై జరిగే నేరాలపై వెంటనే స్పందించి ప్రత్యేక బృందాల ద్వారా గుర్తించి వారికి వెంటనే శిక్షలు పడేలా ఏలూరు రేంజ్ పరిధిలోని 6జిల్లాల్లో ప్రత్యేక టీములు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు.

మహిళల కోసమే శక్తి యాప్

ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించామని, రోడ్ సేఫ్టీ సమావేశాల్లో ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎక్కువ ప్రమాదాలు రోడ్లపై నిలిపి ఉంచిన వాహనాల ద్వారా జరుగుతున్నాయని, రోడ్లపై వాహనాలు నిలిపి ఉంచకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం శక్తి యాప్ ప్రవేశపెట్టిందని, నేరాలకు పాల్పడే వారిని గుర్తించి వారిపై చర్యలు వెంటనే తీసుకోనున్నట్టు తెలిపారు. మలికిపురం స్టేషన్‌లో రికార్డులను ఐజీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా ఆయనకు జిల్లా ఎస్పీ కృష్ణారావు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఐజీ పోలీసు వందనాన్ని స్వీకరించారు. మలికిపురం ఎస్ఐ పి.సురేష్‌కి మొక్క అందజేసి స్వాగతం పలికారు. సమావేశంలో ఎస్పీ బి.కృష్ణారావు, డీఎస్పీ సుంకర మురళీమోహన్, సీఐ నగేష్ కుమార్, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి



షేక్ నాగూర్ (ఫైల్)

గండేపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డు మీద పడి వ్యక్తి మృతిచెందాడు. గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా గండేపల్లికి చెందిన షేక్ నాగూర్ (57) గండేపల్లి నుంచి అతడు డ్రైవర్‌గా పనిచేస్తున్న గైట్ కాలేజీకి బుధవారం మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా మురారి గ్రామ శివారున దాబా ఎదురుగా వచ్చేసరికి మోటార్ అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో తలకు బలమైన గాయమైంది. వెంటనే రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. బంధువులు గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కేసు నమోదు చేశారు.

పురుగుల మందు తాగి...



సింహాద్రి(ఫైల్)

అంబాజీపేట, మే 21 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి వ్యక్తి మృతిచెందాడు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటకు చెందిన రంకిరెడ్డి సింహాద్రి (40) సమస్యలతో మనస్తాపానికి గురై ఈనెల 20న మొసలపల్లి శివారు కొబ్బరి తోటల్లో పురుగుల మందు తాగాడు. ఈ విషయాన్ని స్థానికులు గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో అతడిని అమలాపురం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. అతడికి భార్య జ్యోతి, కుమార్తె కీర్తి, కుమారుడు శ్రీరామ్ ఉన్నారు. ఈ విషయంపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కె.చిరంజీవి తెలిపారు.

ఆసుపత్రికి వెళ్లొస్తుండగా..

కారు ఢీకొని మహిళ మృతి



ప్రమాదంలో మరణించిన మాణిక్యం



ఫైల్‌ఫొటో

రాజానగరం, మే 21 (ఆంధ్రజ్యోతి): ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుని తిరిగి వస్తూ రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కలవచర్ల గ్రామానికి చెందిన యర్రా మాణిక్యం (54) వైద్య పరీక్షలు నిమిత్తం మనుమరాలు అంజలి సహాయంతో బుధవారం రాజానగరం సమీపంలో జీఎస్ఎల్ ఆసుపత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు చేయించుకుని తిరిగి వస్తూ ఆసుపత్రి వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న కారు మాణిక్యాన్ని బలంగా ఢీకొని మీద నుంచి వెళ్లింది. ఇదే సమయంలో వెనుక వైపు వస్తున్న మరో కారు, ప్రమాదానికి కారణమైన కారును ఢీకొంది. దీంతో బలమైన గాయాలు కావడంతో మాణిక్యం అక్కడికక్కడే మృతిచెందింది. మనుమరాలు అంజలి ఈ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడింది. మాణిక్యానికి కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, కలవచర్ల జనసైనికులు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం త్వరితగతిన చేపట్టేలా సహాయ సహకారాలు అందించారు. రాజానగరం ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.500 నకిలీ నోట్లతో ఇద్దరి అరెస్ట్



అంగర పోలీస్ స్టేషన్‌లో నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సీఐ, ఎస్ఐ

అంగర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

కపిలేశ్వరపురం, మే 21 (ఆంధ్రజ్యోతి): రూ.500 నకిలీ నోట్లను చెలామణి చేస్తున్న ఇద్దరు నిందితులను మండపేట రూరల్ సీఐ దొరరాజు పట్టుకున్నారు. ఈ మేరకు బుధవారం కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అంగర పోలీస్ స్టేషన్‌లో కేసు వివరాలను సీఐ దొరరాజు, అంగర ఎస్ఐ రవికుమార్ విలేకర్లకు వెల్లడించారు. మంగళవారం అంగర రైస్ మిల్లు ఎదురుగా ఉన్న కిళ్లీ షాపులో రాజమహేంద్రవరానికి చెందిన మన్యం వీరవెంకట సత్యసీతారామారావు రూ.500 నోటు ఇచ్చి సిగరెట్ బాక్స్ కొన్నాడు. ఆ నోటును చూసి అనుమానం వచ్చిన షాపు యజమాని కసెట్టి సత్యనారాయణ స్థానికుల సాయంతో నిందితుడిని అంగర పోలీసులకు అప్పగించారు. అతడు ఇచ్చిన సమాచారంతో విజయవాడలోని మరో నిందితుడు వారా నవీన్‌ను పట్టుకుని అతడి నుంచి 44 నకిలీ రూ.500 నోట్లను, ల్యాప్‌ట్యాప్, కలర్‌ప్రింటర్, 17ఎగ్జిక్యూటివ్ బాండ్ పేపర్లు, పెన్‌డ్రైవ్, మోటార్ సైకిల్‌ను స్వాధీన పర్చుకున్నామన్నారు. దీనిపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు తరలించనున్నట్టు సీఐ దొరరాజు తెలిపారు.

హైస్కూల్‌లో చోరీ చేసిన ఇద్దరి అరెస్ట్

శంఖవరం, మే 21 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా శంఖవరం హైస్కూల్‌లో చోరీకి పాల్పడ్డ నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు బుధవారం సీఐ బి.సూర్యఅప్పారావు, ఎస్ఐ శ్రీహరిబాబు వారి వివరాలను వెల్లడించారు. శంఖవరం గ్రామానికి చెందిన గామాల అశోక్, బొడపాటి చిన్నోడు స్థానిక హైస్కూల్‌లో కంప్యూటర్లు, ప్రింటర్‌తో పాటు మంచినీటిని శుద్ధిచేసే యంత్రం పార్టులను చోరీ చేశారు. బుధవారం ఉదయం నెల్లిపూడి శివారు బెండపూడి అడ్డురోడ్డులో నిందితులను ఆటోతో పాటు అదుపులోకి తీసుకుని చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



కాకినాడ జిల్లా శంఖవరంలో నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

కాకినాడ జీజీహెచ్‌లో ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

జీజీహెచ్ (కాకినాడ), మే 21 (ఆంధ్రజ్యోతి): తప్పుడు మెడికల్ సర్టిఫికెట్ సృష్టించి ఇచ్చిన వ్యవహారంలో నిజం నిగ్గు తేలడంతో కాకినాడ జీజీహెచ్‌లో పనిచేస్తున్న ఇద్దరు జూనియర్ అసిస్టెంట్‌లపై సస్పెన్షన్ వేటు వేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.... కాకినాడ ఆర్టీసీ పరిధిలో కండక్టర్‌గా పనిచేస్తున్న బుద్దాల వెంకన్న వివాదాస్పదుడు. డిపోలోని ఉన్నతాధికారులతో గొడవపడడంతో అతడిపై కోర్టులో కేసు నడుస్తోంది. ఈ నేపథ్యంలో వెంకన్న పలు పర్యాయాలు కోర్టు వాయిదాకు హాజరుకాలేదు. దాంతో అతడిపై 2024లో వారెంట్ జారీ అయ్యింది. అయితే వెంకన్న కోర్టు వాయిదాలకు హాజరు కాని సమయంలో మెడికల్ సర్టిఫికెట్ కోర్టుకు, డిపోకు సమర్పిద్దామని పథకం పన్నాడు. ఈ క్రమంలో వెంకన్న జీజీహెచ్‌కు వచ్చి ఆర్థో విభాగంలోని కట్లు కట్టే చోట అనధికారికంగా సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న సత్యగురు అనే వ్యక్తిని కలిశాడు. తనకు మెడికల్ సర్టిఫికెట్ కావాలని, డబ్బులు ఇస్తానని చెప్పాడు. దాంతో సత్యగురు నడుం నొప్పి అని చెప్పి ఓపి టికెట్ తీసుకుని రమ్మన్నాడు. అనంతరం ఆర్ఎంవో దగ్గరకు వెళ్లి పాత తేదీల్లో మెడికల్ సర్టిఫికెట్ కావాలని అభ్యర్థించగా ఆమె తిరస్కరించారు. దాంతో సత్యగురు మరో పథకం పన్ని రెగ్యులర్ జూనియర్ అసిస్టెంట్‌లుగా పని చేస్తున్న బి.సత్యనారాయణ, ఎం.ఉమామహేశ్వరరావు నీ పని చేయిస్తారని డబ్బులు తెమ్మన్నాడు. డబ్బులు ఇచ్చిన వెంటనే వారిద్దరూ అదే రోజు మెడికల్ సర్టిఫికెట్‌ను వెంకన్నకు అందజేశారు. ఆ సర్టిఫికెట్‌ను వెంకన్న ఒక కాపీ డిపో మేనేజర్‌కు, మరో కాపీ కోర్టుకు సమర్పించాడు. అయితే ఉద్యోగ రీత్యా వెంకన్న వివాదాస్పదుడైన నేపథ్యంలో అనుమానం వచ్చి ఆ సర్టిఫికెట్‌ను జన్యూనిటీ కోసం డిపో మేనేజర్ జీజీహెచ్‌కు పంపారు. ఆ సర్టిఫికెట్‌ను పరిశీలించిన జీజీహెచ్ అధికారులు ఆ సంతకాలు, ఆ స్టాంపులు జీజీహెచ్‌కు సంబంధించినవి కావని నిర్ధారించి డిపో మేనేజర్‌కు అధికారికంగా తెలియపరిచారు. ఆ నివేదిక ఆధారంగా వెంకన్నను ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగించారు. ఈ వ్యవహారం అంతా ఏడాది పొడవునా సాగింది. అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో వెంకన్న జీజీహెచ్ అధికారులు తనపై తప్పుడు నివేదిక ఇచ్చారని కకలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును పరిశీలించాల్సిందిగా కలెక్టర్ జీజీహెచ్ అధికారులకు సిఫార్సు చేశారు. దాంతో ఆసుపత్రి అధికారులు ఒక కమిటి వేసి విచారణ చేసి 100 శాతం ఆ సర్టిఫికెట్ నకిలీదిగా నిర్ధారించారు. ఆ నివేదికను కలెక్టర్‌కు పంపడమే కాకుండా ఈ వ్యవహారానికి మూలం ఎవరు అనే దానిపై విచారించి. జూనియర్ అసిస్టెంట్‌లైన సత్యనారాయణ, ఉమామహేశ్వరరావులపై సస్పెన్షన్ వేటు వేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే అనధికారికంగా జీజీహెచ్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్యగురుపై పోలీస్‌చర్యలకు అధికారులు ఉపక్రమిస్తున్నారు.

ఉద్యోగాలిప్పిస్తామని మోసం

రాజోలులో ముగ్గురిపై కేసు నమోదు

నిందితుల్లో ఇద్దరు అమలాపురం మాజీ ఎంపీ అనురాధ పీఏలు

రాజోలు, మే 21(ఆంధ్రజ్యోతి): ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేశామని రాజోలు ఎస్ఐ బి.రాజేష్‌కుమార్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొన్నమండకు చెందిన మోకా రాజబాబు కుమారుడు దిలీప్‌కుమార్, మరో నలుగురు నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రాజోలు మండలం ములికిపల్లికి చెందిన ఎం.రాంబాబు ద్వారా అప్పటి అమలాపురం ఎంపీ చింతా అనురాధ వద్ద పీఏలుగా పనిచేసిన కె.చరణ్, కె.శ్రీకాంత్ వద్దకు 2021వ సంవత్సరంలో తీసుకువెళ్లారు. స్మార్ట్ విలేజ్, ఓఎన్జీసీ, అగ్రికల్చరల్ డిపార్టుమెంట్‌లో ఉద్యోగాలు ఇప్పించి ఉపాధి కల్పిస్తామని నమ్మించారు. ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.లక్షా 50వేల చొప్పున డబ్బులు వసూలు చేశారు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చి మోసం చేశారు. కొంత కాలానికి అవి నకిలీవని తేలడంతో తమ డబ్బులు తిరిగి ఇచ్చేయాలని బాధితులు కోరారు. డబ్బులు తిరిగి ఇవ్వక వేరొక ఉద్యోగం వేయిస్తామని చెబుతూ కాలయాపన చేశారు. దీంతో రాజోలు పోలీసుస్టేషన్‌లో అడబాల క్రాంతి, లింగమూర్తి, జిల్లెల్ల వంశీ, ఎస్.విజయ్‌కుమార్, ఎస్.విజయ్‌కుమార్, పి.దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కె.చరణ్, కె.శ్రీకాంత్, ఎం.రాంబాబులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

అన్నవరంలో యోగాసనాలు

అన్నవరం, మే 21 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో నెలరోజులపాటు భక్తులు, ఉద్యోగులతో యోగాసనాలు వేయించి వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బుధవారం నుంచి అన్నవరం దేవస్థానం చేపట్టింది. నెలరోజులు పాత నిత్యకల్యాణమండపంలో ఈ యోగాసనాల కార్యక్రమం చేపట్టనున్నట్టు ఈవో సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ రోహిత్, దేవస్థానం ఉద్యోగులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



సత్యదేవుడి సన్నిధిలో యోగాసనాలు వేస్తున్న ఉద్యోగులు

8 ఇసుక లారీల సీజ్

కె.గంగవరం, మే 21 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం - కోటిపల్లి రహదారిలో బుధవారం ఏవిధమైన అనుమతులు లేకుండా తరలిస్తున్న 8 ఇసుక లారీలను అదుపులోకి తీసుకున్నారు. పామర్రు ఎస్.ఐ. ఎస్.కె.జానీబాషా చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మైనింగ్ డిపార్టుమెంట్ అధికారులు బృందం తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టు తెలిసిందని, దీంతో మైనింగ్ అధికారిణి సుజాత ఎనిమిది ఇసుక లోడ్ లారీలను సీజ్ చేసి తమకు కస్టడీకి అప్పగించారని పేర్కొన్నారు. ఇవి కపిలేశ్వరపురం మండలంలోని ఇసుక ర్యాంపుల నుంచి వస్తున్నట్టు తెలిసింది.

మంత్రి కందుల దుర్గేష్ ఆకస్మిక పర్యటన



నిడదవోలులో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి

నిడదవోలు, మే 21 (ఆంధ్రజ్యోతి): మురు గునీటి కాలువల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి, ప్రజారోగ్యానికి అధికారులు పెద్దపీట వేయాలని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డులో జరుగుతున్న మురుగునీటి కాలువ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ నాణ్యతతో పాటు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ఈయనతోపాటు పార్టీ నేతలు ఉన్నారు.

కొవ్వూరులో త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం



కొవ్వూరులో ప్రచారం నిర్వహిస్తున్న హిందూ జ్ఞానవేదిక సభ్యులు

కొవ్వూరు, మే 21 (ఆంధ్రజ్యోతి): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. వేసవిసెలవులను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన 101 ఆధ్యాత్మిక త్రైతసిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేసి, జ్ఞానమార్గాన్ని అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో హిందూ జ్ఞానవేదిక రాజమహేంద్రవరం కమిటీ అధ్యక్షుడు శేఖర్‌బాబు, లక్ష్మీనారాయణ, సోమినాయుడు, నాగేశ్వరరావు, వ్యాస్, భరత్, సత్యవతి, సరిత, రమాదేవి, సూర్యకుమారి, చిన్నారి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వర్శిటీకి..వెలుగు తెచ్చాం!

● రాజమహేంద్రవరంలోనే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
● ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, మే 21(ఆంధ్రజ్యోతి): చారిత్రక రాజమహేంద్రవరానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని సాధించగలిగామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం తిలక్‌రోడ్డులోని తన కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు.రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు హైదరాబాద్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీని రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ 2024 ఆగస్టు 5న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ప్రతిపాదన పంపించానని చెప్పారు. దీనిపై పూర్తి వివరాలు పంపించాలని ఆయన సూచించడంతో 2024 సెప్టెంబరు 17న అన్ని వివరాలు అందజేసినట్టు చెప్పారు. ఆనాడు దివంగత ఎన్టీఆర్ తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపిస్తే నేడు ఆయన మనవడు నారా లోకేశ్ దీనికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేశారన్నారు.10వ షెడ్యూల్‌లో ఆగిపోయిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ, ఆంధ్ర మహిళా సాంస్కృతిక కళాశాల ఏర్పాటును కోరానని చెప్పారు. బొమ్మూరు సాహిత్య పీఠానికి ఉన్న 40 ఎకరాల భూమి లో జీపీసీఎల్, నాక్, కలెక్టర్ కార్యాలయం భవనాలకు కేటాయించిన వాటిని మినహాయించగా 12 ఎకరాలు పైబడి యూనివర్శిటీకి ఉందన్నారు. యూనివర్సిటీ కార్యకలాపాలు రాజమహేంద్రవరం నుంచి ప్రారంభం అవుతాయి కాబట్టి ఇంకా కావాల్సిన సదుపాయాలు నిర్మాణాలపై మంత్రి లోకేశ్‌ను కలిసి వివరిస్తామన్నారు. తెలుగు యూనివర్శిటీకి సంబంధించి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేసిన ప్రొఫెసర్ నిరీక్షణ బాబుకు అభినందనలు తెలిపారు.కూటమి ప్రభుత్వంలో తెలుగుకు వెలుగులు వచ్చాయని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేబి నెట్ ఆమోదించడం ఆనందించదగ్గ విషయమన్నారు. పదో షెడ్యూల్‌లో పెట్టిన యూనివర్శిటీలో ఏపీలో అడ్మిషన్లు అపేస్తే గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.సమావేశంలో కూటమి నాయకులు వై.శ్రీను ,కాశినవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాస్,బుడ్డిగ రాధ,కొయ్యల రమణ, బుడ్డిగం రవి, మరుకుర్తి రవియాదవ్, సత్యనారాయణ, రామకృష్ణారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

వర్శిటీ ఏర్పాటు ఆనందం : గోరంట్ల



రాజమహేంద్రవరంరూరల్, మే 21(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం కేంద్రంగా తెలుగుకు వెలుగు వచ్చిందని ఎమ్మెల్యే గోరం ట్ల బుచ్చయచౌదరి అన్నారు. అమెరికాలో ఉన్న ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాను అనేక పర్యాయాలు రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు, మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్‌కు కళలకు నిలయ మైన రాజమహేంద్రవరం నగరాన్ని పొట్టి శ్రీరా ములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్ర ంగా మార్చాల్సిన ఆవశ్యకతను వివరించానన్నారు. సానుకూలంగా స్పందించి తగు నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.వర్శిటీ ప్రధాన కేంద్రం రాజ మహేంద్రవరంలో ఏర్పాటు చేయడం వల్ల ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయన్నారు.భవిష్యత్‌లో నృత్యం, తెలుగు నాటక రంగం, చిత్రలేఖనం జానపదం తదితర రంగాలు వర్శిటీలో ప్రారంభించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ సభకు తరలిరండి

నల్లజర్ల, మే 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 3వ రాష్ట్ర కౌన్సిల్ సభ జూన్ 5న విజయవాడలో జరుగుతుందని, దీనికి ఉద్యోగులంతా హాజరై సభను విజయవంతం చేయాలని గోపాలపురం నియోజకవర్గ అధ్యక్షురాలు (డీటీనల్లజర్ల) వల్లూరి శాంతిప్రియ పిలుపునిచ్చారు. ఎన్. రాజు, ఎస్.ప్రసాద్, సర్దార్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలు

300 మందికి 281 మంది హాజరు

రాజానగరం, మే 21(ఆంధ్రజ్యోతి): ఏపీ ఈఏపీసెట్ 2025 ఆన్‌లైన్ పరీక్షలు గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయు) లోని గైట్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షకు రెండు సెషన్స్ లో 300 మందికి 281 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ బి.సుజాత తెలిపారు. ఈకార్యక్రమంలో పరీక్షా కేంద్రం టెస్ట్ సెంటర్ అడ్మిన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు టీడీపీ మహానాడు

రంగంపేట, మే 21 (ఆంధ్రజ్యోతి): ఈనెల 23న రాజమండ్రిలో చెరుకూరి కళ్యాణ మండలంలో తూర్పుగోదావరిజిల్లా టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఆళ్ళ గోవిందు తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

27 నుంచి ఆర్ఎస్ఎస్ శిక్షణ తరగతులు

రంగంపేట, మే 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక సంఘం పెద్దాపురం ఖండ ఆధ్వర్యంలో రంగంపేట నుంచి ముకుందవరం వెళ్లే రోడ్డులో ఎస్.వి.ఎస్. స్కూల్‌లో ఈనెల 27వ తేదీ నుంచి 29 వరకు ప్రారంభించిన శిక్షవర్గ 2025 నిర్వహిస్తున్నామని సమరసతా సేవా ఫౌండేషన్ కాకినాడజిల్లా సాంస్కృతిక ప్రముఖ్ సింగన వీరవెంకట సత్యనారాయణ తెలిపారు. పెద్దాపురం ఖండ కార్యావహ ఎస్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు 15 నుంచి 60 సంవత్సరాల గల పురుషులకు వ్యాయామం, యోగాసనాలు, ఆటలు, కథలు, దేశభక్తి, దైవభక్తి, జా తీయ భావాలు, వ్యక్తిత్వ నిర్మాణం, ఆర్.ఎస్.ఎస్.శారీరక, మానసిక శిక్షణతరగతులు నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు 8099221797, 9885167399, 9989949112కు ఫోన్‌చేసి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు.

జీడిమామిడి రైతులు కుదేలు

దివాన్‌చెరువు, మే21 (ఆంధ్రజ్యోతి) : కనీస ధరలు లేక పెట్టుబడి చేతికి అందక జీడిమామిడి రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని బీజేపీ జిల్లా కార్యవర్గసభ్యులు దొడ్డా అర్జున్ అన్నారు. స్థానిక విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ జీడిపిక్కకు మంచిధర వస్తుందనే ఆశతో వడ్డీకి సొమ్ముతెచ్చి తోటలు సాగుచేసిన కౌలు రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారన్నారు. ఎకరాకు నాలుగు నుంచి 5 బస్తాలు పిక్కలు దిగుబడి రావలసి ఉండగా కనీసం బస్తా పిక్కలు రావడంలేదన్నారు. ఇందుకు వాతావరణ పరిస్థితులే కారణమని తెలిపారు. దీనికితోడు బస్తా పిక్కలు(80 కేజీలు) కు రూ.9000 మాత్రమే లభిస్తోందన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

రాజానగరం, మే 21 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై గైట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో కారు ఢీకొని మోటార్ సైక్లిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి. బిక్కవోలు మండలం బలభద్రపురానికి చెందిన కొవ్వూరి వెంకటరెడ్డి అనే వ్యక్తి రాజమహేంద్రవరం నుంచి మోటార్ సైకిల్‌పై రాజానగరం వైపుగా వస్తున్నాడు. మార్గమధ్యలో గైట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోకి వచ్చేసరికి వెనుకవైపు నుంచి వస్తున్న కారు మోటార్ సైకిల్‌ను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో వెంకటరెడ్డి తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స కోసం జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు రాజానగరం ఎస్.మనోహర్ కేసు నమోదు చేశారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడి మృతి

కొవ్వూరు, మే 21 (ఆంధ్రజ్యోతి) : రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందినట్టు తాడేపల్లిగూడెం రైల్వే ఎస్ఐ పి.అప్పారావు తెలిపారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ ఒకటో నెంబర్ ప్లాట్‌ఫారం శివారున బుధవారం ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. మృతుడికి సంబంధించి ఎటువంటి వివరాలు తెలియరాలేదు. వయస్సు సుమారు 65 సంవత్సరాలు ఉంటుందని, అతని ఒం టిపై నీలం రంగు గళ్ల లుంగీ, నీలం, తెలుపు రంగు గళ్ల చొక్కా ఉన్నాయన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9347237683 నెంబర్‌ను సంప్రదించాలని ఎస్ఐ సూచించారు.

స్నితప్రజ్ఞత సాధించడమే యోగాకు పరిపూర్ణత

● ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అనపర్తి ర్యాలీలో పాల్గొని ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి, మే 21(ఆంధ్రజ్యోతి): యోగా అంటే యోగాసనాలు వేయడమేకాదని యోగా మొదటి దశ మాత్రమేనని యోగాలో ఎనిమిది దశలు ఉన్నాయని చివరగా యోగాలో స్నిత ప్రజ్ఞత సాధించడమే పరిపూర్ణ యోగాకు నిదర్శనమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో నెల రోజులపాటు నిర్వహించనున్న క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అనపర్తిలో ఉద్యోగుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొన్నారు. అనపర్తి బాలుర ఉన్నత పాఠశాల నుంచి స్వామి వివేకానందుడి విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. యోగాను ప్రపంచ వ్యాప్తంగా ఆచరణలో పెట్టాలన్న సంకల్పంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జూన్ 21వ తేదీన ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. వచ్చేనెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఎం.రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంఈవో నల్లమిల్లి సత్తిరెడ్డి, వివిధశాఖల అధికారులు, ఉద్యోగులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

రాజానగరం: యోగ చేయడంవల్ల శారీరక ధృడత్వంతో పాటుగా మానసిక ప్రశాంతత చేకూరుతుందని పలువురు అధికారులు పేర్కొన్నారు. యోగా మాసోత్స వంలో భాగంగా మండల కేంద్రమైన రాజానగరంలోని వివిధశాఖల అధికారులు బుధవారం యోగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు అధికారులు మాట్లాడారు. తహసీల్దార్ జి.అనంత లక్ష్మీ సత్య వతి దేవి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గట్టి రామభాస్కర్, ఏఈ ఎం.సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

యోగాంధ్ర సాధనకు కృషి చేయాలి

బిక్కవోలు: యోగాంధ్ర సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బిక్కవోలులోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. పందలపాక ఉన్నత పాఠశాల పీడీ యువరాజారెడ్డి యోగా విశిష్టతను తెలిపి యోగాసనాలు వేయించారు. కూటమి నేతలు పాలచర్ల చిట్టిబాబుచౌదరి, గొర్రెల తిమ్మూర్తులు, ఓవి.కృష్ణ, ఎంపీడీవో వి.శ్రీనివాస్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

రంగంపేట: యోగాను జీవనశైలిలో ఒక భాగం చేసుకోవాలని, యోగాతో మానసిక వత్తిడిపోయి ప్రశాంతత కలుగుతుందని టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఆళ్ళ గోవిందు అన్నారు. బుధవారం రంగంపేట మండలం పీహెచ్‌సీలో ఎంపీడీవో సాయిబాబు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, అధికారులు అందరు కలిసి నిర్వహించిన యోగా డే మాసోత్సవాలు కార్యక్రమంలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమినాయకులు, అధికారులు యోగా సనాలు వేశారు. గిరజాల సత్తిబాబు, ఉండవిల్లి గిరిబాబు, పోతుల చిన్నికాపు, బలిరెడ్డి దుర్గారావు, వీరభద్రరావు, గుండుబిల్లి ప్రసాద్ మండవిల్లి గుప్త, పుట్టా సోమన్నచౌదరి, తహశీల్దార్ కోసు అనసూయ, పీహెచ్‌సీ వైద్యాధికారిణి బి.వేణుశ్రీ లక్ష్మీ, ఎంఈవో- 2 పి.మధుసూధనరావు, గ్రామ సెక్రటరీ శ్రీరామమూర్తి పాల్గొన్నారు.



రాజానగరంలో యోగ అవగాహన ర్యాలీలో అధికారులు

రైల్వే స్టేషన్‌లో ఫొటోలు తీస్తూ ఓ మహిళ హల్‌చల్

● విచారించి పంపేసిన ఆర్పీఎఫ్ పోలీసులు



మహిళను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

రాజమహేంద్రవరం, మే 21(ఆంధ్రజ్యోతి): రాజమండ్రి రైల్వే స్టేషన్లో ఓ మహిళ ఫొటోలు తీస్తూ గందరగోళాన్ని సృష్టించి పోలీసులను పరుగులు పెట్టించింది. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో మహిళా ప్రయాణికులు వేచి ఉండే గదిలో ఉన్న మహిళలను ఒకామె సెల్‌ఫోన్‌తో ఫొటోలు తీయడం ప్రారంభించింది. అంతకు ముందు విధులు నిర్వర్తిస్తున్న రైల్వే సాంకేతిక సిబ్బందిని, బోగీలను ఫొటోలు తీసినట్లు చెబుతున్నారు. దీంతో మహిళా ప్రయాణికులు ఆమెను ప్రశ్నిస్తూ గది బయటకు తీసుకొచ్చారు. ఇరువురి మధ్యా వాదన జరుగుతుండగా విధుల్లో ఉన్న ఆర్పీఎఫ్ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. ఎందుకు ఫొటోలు తీస్తున్నారని ఆమెను ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పుకొచ్చింది. విజయవాడ నుంచి వచ్చానని, తన కొడుకు తప్పిపో యాడని ఇలా ఏవేవో చెప్పసాగింది. దీంతో ఆమెను ఆర్పీఎఫ్ పోలీసులు స్టేషన్‌కి తీసుకెళ్లి విచారించారు. ఆ మె మానసిక స్థితి నిలకడగా లేదని, అందువల్ల ఆ విధంగా ప్రవర్తించిందని, వివరాలు సేకరించి పంపేశామని ఆర్పీఎఫ్ రాజమండ్రి పోస్ట్ కమాండర్ రాజు తెలిపారు. అయితే.. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పరిస్థితి గంభనంగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఆమె రైల్వే స్టేషన్లో ఫొటోలు తీస్తుండ డంపై అనుమానాలు రేకెత్తాయి. ప్రాథమిక విచారణ అనంతరం ఇబ్బంది లేదని పోలీసులు పేర్కొనడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు

మోరంపూడి ఫ్లైఓవర్‌కు లైట్లు, సర్వీస్ రోడ్లు వేయించలేరా

● మాజీ ఎంపీ భరత్‌రామ్

దివాన్‌చెరువు, మే 21(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంవచ్చి ఏడాది అవుతున్నా మోరంపూడి ఫ్లైఓవర్‌పై ఇంతవరకూ ఒక్కలైటు కూడా వేయించలేని పరిస్థితి నెలకొందని మాజీ ఎంపీ, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ విమర్శించారు. దివాన్‌చెరువులోని ఎన్‌హెచ్ పీడీ కార్యాలయంలో నేషనల్ హైవే అథారిటీస్ డీజీఎం సురేంద్రనాధ్‌ను బుధవారం మాజీ ఎంపీ భరత్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంతో కష్టపడి తమ హయాంలో మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మించామని చెప్పారు. దానిపై లైటింగ్ లేకపోవడం వలన, సర్వీస్ రోడ్లు వేయకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మోరంపూడి ఫ్లైఓవర్‌వద్ద లైట్లు, సర్వీస్ రోడ్ల గురించి ఫ్లైఓవర్‌వద్ద ఆందోళన చేసినా ఫలితం లేకపోవడంతో నేషనల్ హైవే పీడీని కలిసి వివరించేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. కాంట్రాక్టర్ సమస్య ఉందని వారంరోజులలో చేస్తామని అధికారులు చెప్పారన్నారు. ప్రజలు ఇబ్బందులను గమనించి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఏవీ అప్పారావురోడ్, జెఎన్ రోడ్డు జంక్షన్లు కూడా భవిష్యత్‌లో విపరీతమైన ట్రాఫిక్ తట్టుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా గోదావరి పుష్కరాలు వస్తున్నందున లాలాచెరువు, ఐటీసీ సెంటర్ మధ్య ఈ రెండు జంక్షన్లకు మోరంపూడిని అనుసంధానం చేస్తూ సింగిల్ ఫ్లైఓవర్ తీసుకురావాలని భరత్‌రామ్ కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వాసంశెట్టి గంగాధరరావు, గుత్తుల మురళీధర్, మార్తి లక్ష్మీ, దాసి వెంకట్రావు, కడియాల శ్రీను, పీత రామకృష్ణ, సప్పా ఆదినారాయణ, గణేష్, చీర రాజు, బొప్పన సుబ్బారావు, మునీశ్వర్ పాల్గొన్నారు.

చెత్తసేకరణలో నందిగంపాడుకు ప్రథమస్థానం

చాగల్లు, మే 21 (ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి చెత్త సేకరణ, సంపద తయారీ కేంద్రం నిర్వహణపై రాష్ట్రప్రభుత్వం నిర్వహిం చిన ఐవీఆర్ఎస్ సర్వేలో నందిగంపాడు పంచాయతీ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి వి.శిరీషరాణిని, ఎంపీడీవో ఆర్.శ్రీదేవి, మండల స్థాయి అధికా రులు ఘనంగా సన్మానించారు. కొవ్వూరు డివిజన్ పరిధిలోని చాగల్లు, నెలటూరు, దారవరం, బ్రాహ్మణగూడెం, ఊనగట్ల, మల్లవరం, పంచాయతీలు మెరుగైన ఫలితాలు సాధించి డివిజన్‌స్థాయిలో ద్వితీ యస్థానం పొందాయి. ఈవోఆర్డీ ఆర్. శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

పరిశ్రమల అధికారిని కలిసిన నర్సరీ సంఘం



మొక్కను అందజేస్తున్న నర్సరీ సంఘం అధ్యక్షుడు రత్నం అయ్యప్ప, కార్యవర్గ సభ్యులు

కడియం, మే 21(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిశ్రమల అభివృద్ధి అధికారులతో సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం అయ్యప్ప ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల అభివృద్ధిశాఖ అధికారి వాణిధర్, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ సత్యనారాయణలను కలిశారు. కడియం నర్సరీ రైతులకు ఉపయోగకరమైన పాలిబాగ్స్ ఫ్యాక్టరీ, ప్లాంట్స్ ప్యాకింగ్ యూనిట్ తదితర అంశాలపై మాట్లాడారు. ఎఫ్‌పీవో నుంచి 10 శాతం పెట్టుబడితో 90శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ విధానంపై సమీక్షించారు. కార్యక్రమంలో నర్సరీ సంఘం అధ్యక్షుడు రత్నం అ య్యప్ప, కార్యవర్గ సభ్యులు కొండేపూడి నాగు, తాడాల నాగేశ్వరావు, రత్నం బాబ్జి, పాటంశెట్టి శేషుకుమార్,నాగేశ్వరరావు ఉన్నారు.

'ఇంటింటికీ రేషన్ వ్యవస్థను కొనసాగించాలి'



కడియంలో నిరసన తెలుపుతున్న మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ఆపరేటర్లు

కడియం, మే 21(ఆంధ్రజ్యోతి): ఇంటింటికీ రేషన్ పంపిణీ వ్యవస్థను కొనసాగించాలని కడియం మండల మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కడియం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రంఅందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 9,260 యూనిట్లపై 18,520 మంది ఉపాధి పొందుతున్నామన్నారు. నిరుద్యోగులైన తమకు గత ప్రభుత్వం 2021 నుంచి 2027 వరకు ఆరేళ్లపాటు ఉపాధి కల్పించే విధంగా నియమించారన్నారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కుటుంబాలు రోడ్డున పడతాయని వాపోయారు. కనీసం 2027 వరకైనా ఉపాధి కల్పిస్తే ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుంటామని తెలిపారు దీనిపై ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ సంఘ అధ్యక్షుడు చెల్లుబోయిన దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షుడు యనమదల మణికంఠ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు

ఎండీయూ వ్యవస్థను మరింత మెరుగుపర్చాలి

రాజమహేంద్రవరంఅర్బన్, మే 21 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు నిత్యావసరాల పంపిణీలో ఉపయోగకరంగా ఉన్న ఎండీయూ వ్యవస్థను రద్దు చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సీపీఎంజిల్లా కార్యదర్శి టి.అరుణ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎండీయూ వ్యవస్థ కొనసాగిస్తూ, దీంతోపాటు రేషన్‌షాపుల వద్ద కూడా సరుకులను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

'రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం'

రాజమహేంద్రవరం సిటీ, మే 21(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు అబ్దుల్లా షరీఫ్ అన్నారు. నగరంలో రాజీవ్‌గాంధీ 34వ వర్థంతి కార్యక్రమానికి నగర ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాసరావు, పీసీసీ కార్యదర్శి బెజవాడ రంగరావు, డీసీసీ ఉపాధ్యక్షుడు దేవత సుధాకర్‌లతో కలిసి హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ దేశంలో తీసుకువచ్చిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్ విప్లవంను గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బత్తిన చంద్రరావు, నాయకులు జాహెద్ అక్తర్, ఎండీ ఫిరదౌజ్, ఎండీ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వీఆర్‌వోల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి



తహశీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అనపర్తి మండల విలేజ్ రెవెన్యూ అధికారులు

అనపర్తి, మే 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విలేజ్ రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం అనపర్తి తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు మండల విలేజ్ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాల రేషనలైజేషన్ ప్రక్రియలో గ్రామ రెవెన్యూ అధికారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తోందని ప్రభుత్వ నిర్ణయంలో పునరాలోచన చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పీఎన్ ఆర్ ఉపేంద్రకుమార్, పి.వెంకటేశ్వరరావు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పది లీటర్ల సారా స్వాధీనం

రాజమహేంద్రవరం సిటీ, మే 21(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలోని తాడితోట సమీపంలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని 10లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం తాడితోటకు చెందిన డి.జాన్ అనే వ్యక్తి బుధవారం సారాను విక్రయిస్తుండగా వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. అతడిని అరెస్టు చేసి సారాను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.






ఆరోగ్యయోగమే!

యోగా మాసోత్సవం ఆరంభంలో మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం, మే 21 (ఆంధ్రజ్యోతి): జీవన విధానంలో యోగా సాధనను ఒక భాగంగా చేసుకుంటే చాలా అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గౌతమి ఘాట్‌లో బుధవారం యోగా మాసోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21 నుంచి నెల రోజుల పాటు యోగా సాధనపై 'యోగాంధ్ర-2025' నినాదంతో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. వచ్చే నెల 21న విశాఖ పట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొంటారన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ యోగా మాసోత్సవానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేశారన్నారు. ప్రధాని మోదీ రాక సందర్భంగా ప్రభుత్వం ఐదుగురు మంత్రులతో ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీలో తాను ఒక సభ్యుడినని చెప్పారు. కమిటీ ద్వారా రానున్న రోజుల్లో యోగా అభ్యసన దిశగా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యోగా మాసోత్సవాల్లో ప్రజలు పాల్గొనాలని కోరారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనానికి యోగా ఆవశ్యకమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ నరసింహ కిశోర్,జేసీ చిన్న రాముడు, కమిషనర్ కేతన్ గార్గ్,అదనపు ఎస్పీ మురళీకృష్ణ,ఆర్డీవో కృష్ణ నాయక్, డీఎస్పీ భవ్య కిశోర్,సీపీవో ఎల్.అప్పలకొండ తదితరులు యోగాసనాలు వేశారు.





ఉపయోగం : గౌతమి ఘాట్‌లో యోగాసనాలు వేసిన మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ ఇతర ఉద్యోగులు

డివిజన్ / ఎకరాలు	
పెద్దాపురం	2,268
కాకినాడ	553
అమలాపురం	795
రాజమహేంద్రవరం	412

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో భూదాన భూముల రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. భూమిపై హక్కు ఉన్నా ఆన్‌లైన్‌లో మార్పులు చేర్పులు జరగక..ఏ పథకాలు వర్తించక నానా తంటాలు పడుతున్నారు. అటు భూదాన బోర్డు పట్టించుకోక.. రెవెన్యూ అధికారులు సంబంధం లేదని వదిలేస్తుండడంతో నరకయాతన పడుతున్నారు. తమ సమస్య పరిష్కారానికి ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నారు.ఎప్పుడో తాతల పేరున, తండ్రుల పేరునా ఉన్న రికార్డులే నేటికి ఆన్‌లైన్‌లో దర్శనమిస్తుండడంతో వాటిని తమ పేరున బదిలీ చేయించుకోవడానికి కాళ్లరిగేలా తిరుగుతున్నారు.





భూదాన బోర్డు భూములు

భూ..తాన్!

రైతుల పాలిట భూతంగా భూదాన భూములు

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూదాన యజ్ఞబోర్డు ఉండేది. ఇది భూదాన రైతులకు పట్టాలను మంజూరు చేసేది. ఈ బోర్డు నుంచి పట్టా తెచ్చుకున్న వారికి వారి పేరున అప్పట్లో ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాస్ పుస్తకాలను సైతం రెవెన్యూ అధికారులు మంజూరు చేసేవారు. ఆ తర్వాత భూదాన్ బోర్డును తొలగించడంతో గతంలో ఎవరైతే ఆన్‌లైన్‌లో ఉన్నారో వారి పేరునే నేటికీ ఆన్‌లైన్‌లో భూమి చూపిస్తోంది. వీరి వారసులు, వారి నుంచి కొనుగోలు చేసుకున్న రైతుల పేర్లు మాత్రం ఎన్నో ఏళ్లుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. దీంతో వీరికి ఏ పథకాలు వర్తించడం లేదు. తమ తండ్రి చనిపోవడంతో వారసుడిగా తమ పేరును ఆన్‌లైన్‌లో గుర్తించాలంటూ వేలాది మంది అన్నదాతలు ఉమ్మడి జిల్లాలో రెవెన్యూ అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రాలు అందించారు. అయినా ఇప్పటికీ ఫలితం ఉండడం లేదు. భూదాన బోర్డు నుంచి ఆ భూమి తమదేనంటూ పత్రం మంజూరు చేయించుకుంటే తప్పించి తాము ఏం చేయలేమని అధికారులు తెగేసి చెప్పేస్తున్నారు. చాలామంది రైతులకు అసలు భూదాన బోర్డు, రైతు చట్టాల పై అవగాహన లేదు.కొంత కాలంగా అధికారులు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటుచేసి భూసమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చారు. ఇవేవీ అన్నదాతల సమస్యలు పరిష్కరించలేదు. కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పలువురు రైతులు మాట్లాడుతూ పాతికేళ్ల నుంచీ తమ కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని కన్నీటి పర్యంతమవుతున్నారు.

రీ సర్వేలోనూ అంతే...

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో భూముల రీసర్వే జరుగుతోంది. రీసర్వే ద్వారా తమకు హక్కులు లభిస్తాయని, పాతికేళ్ల కింద ఉన్న పేర్లకు బదులు వారసులుగా తమ పేర్లు ఆన్‌లైన్ అవుతాయని అన్నదాతలు భావించారు. కానీ రీసర్వేలో సైతం అధికారులు ఆ భూములు పాత యజమాని పేరునే గుర్తిస్తున్నారు. అదే సమయంలో ప్రస్తుతం సాగులో ఉన్న రైతు పేర్లను ప్రస్తావిస్తూ భూదాన అధికారులకు పంపుతు న్నారు. ప్రస్తుత వారసులు తమ పేరున ఆన్‌లైన్ చేయాలని అర్జీలు ఇస్తున్నా భూదాన అధికారులు నిర్ణయం తీసుకోవాలని చెబుతున్నారు. దీంతో తమకు ఎప్పుడు హక్కులు వస్తాయో తెలియక వీరంతా దిగులు చెందుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భూదాన బోర్డు భూములను అప్పటి అధికార పార్టీ పెద్దలు కొందరు అడ్డగోలుగా తమ పేరున ఆన్‌లైన్ చేయించేసుకున్నారు. తమ పలుకుబడి ఉపయోగించుకున్నారు. సామాన్య రైతులు దిక్కుతోచని స్థితి ఎదుర్కొంటున్నారు. భూదాన బోర్డు భూములను పూర్వం నుంచీ సాగు చేసుకుంటున్న రైతులకు, వారి వారసులకు భూమిపై హక్కు కల్పించాలని అన్నదాతలు కోరుతున్నారు. ప్రస్తుతం పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌లో 2,268 ఎకరాలు, కాకినాడ డివిజన్‌లో 553, అమలాపురం డివిజన్‌లో 795, రాజమహేంద్రవరంలో 413 ఎకరాలు, రంపచోడవరం డివిజన్‌లో 179 ఎకరాలు, కొవ్వూరులో ఇదేవిధంగా భూదాన భూములు ఉన్నాయి. వీటిలో దాదాపు అన్నింటికి అప్పట్లో పట్టాలిచ్చేశారు. వీటిని అనుభవిస్తున్న రైతులకు సంబంధించి వారసులకు హక్కులు లేకపోవడం ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది.

వారసులకు హక్కుల్లేవ్..

గతంలో ప్రభుత్వాలు భూదాన భూములను రిజిస్ట్రేషన్ చేసుకునే వేసులు బాటును కల్పించగా 2000 సంవత్సరం నుంచి నిలిపివేశాయి. ఆ తర్వాత వారసులు వీటిని తమ పేరుపై మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నా కుదరడం లేదు. ఈ నేపథ్యంలో 4,211 ఎకరాల్లో పాతికేళ్ల కిందట రికార్డుల్లో ఉన్న రైతుల పేర్లే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. చనిపోయిన వారి స్థానంలో వారసుల పేర్లను సైతం తాజా రీసర్వేలోను గుర్తించడం లేదు. దీంతో వీరంతా తమ గోడు వినాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత ప్రభుత్వంలో కొందరు పెద్దలు మాత్రం భూదాన భూములను పరపతితో ఆన్‌లైన్ చేయించేసుకున్నారు.

- భూదాన్ భూముల అగచాట్లు
- హక్కు ఉన్నా పథకాలకు దూరం
- ఆన్‌లైన్‌లో మార్పులు చేర్పుల్లేవ్
- పాతికేళ్లుగా ఎదురుచూపులు
- ఉమ్మడి జిల్లాలో 4,211 ఎకరాలు
- అధికారులకు రైతుల మొర
- చనిపోయినా రికార్డుల్లోనే..
- రీసర్వేలోను అదే తీరు
- కళ్లెదుట భూమి..కాగితాల్లో లేదు

అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ల ద్వారా పదుల కొద్దీ ఎకరాల భూమిపై యాజమాన్య హక్కులు పొందారు. అప్పుడు ఇద్దరు కలెక్టర్లు అడ్డగోలుగా వ్యవహరించారు. పాతికేళ్ల కింద ఆక్రమించిన, కొనుగోలు చేసిన వాటిని ఇష్టానుసారం తమ పేరుపై బదిలీ చేయించేసుకుని హక్కులు పొందారు. కోనసీమ జిల్లా రామచంద్రపురం, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఉన్నట్టు సమాచారం. సామాన్య రైతుల గోడు మాత్రం ఎవరూ వినడం లేదు. 2000 ఏడాదికి ముందు కొనుగోలుచేసిన యజమానులు సైతం అర్జీలతో ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.



జాతీయస్థాయి నాటక పోటీల్లో భాగంగా మూలారెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి కందుల దుర్గేష్

నాటక రంగానికి పూర్వ వైభవం తెస్తాం..

జాతీయస్థాయి నాటక పోటీల ప్రారంభంలో మంత్రి దుర్గేష్

అనపర్తి, మే 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నాటక రంగాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అనపర్తి మండలం రామవరంలో నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ 36వ జాతీయస్థాయి సాంఘిక నాటిక పోటీలను బుధవారం రాత్రి మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. పరిషత్ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. సీఎం చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా పనిచేయడం తన అదృష్టమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నంది నాటకోత్సవాలను పునఃప్రారంభించి అనేకమంది కళాకారులను సత్కరించామన్నారు. నాటక రంగం అంతరించి పోలేదని.. బతికే ఉందని.. ప్రోత్సాహమే కరువైందన్నారు. కళాకారులకు అందించే పింఛన్లను సైతం వైసీపీ ప్రభుత్వం నిలిపివేసి తీరని అన్యాయం చేసిందన్నారు. నాటక రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా పరిషత్‌లకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ ఏడాది నవంబరులో నంది అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. తండ్రి ఆశయాన్ని నిలిపేందుకు పరిషత్‌ను తన భుజస్కంధాలపై వేసుకుని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందించారు. రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కళలను బతికించాలన్న మూలారెడ్డి సంకల్పాన్ని వారసత్వంగా తీసుకుని ఓ వైపు ప్రజాసేవ మరోవైపు కళాసేవ చేస్తున్న రామకృష్ణారెడ్డికి కళామతల్లి ఆశీస్సులు మెండుగా ఉంటాయన్నారు. ఈ పరిషత్ శత వార్షికోత్సవాలు దిగ్విజయంగా జరుపుకోవాలన్నారు. సినీ నటుడు గౌతమ్‌రాజు మాట్లాడుతూ పరిషత్ ఏర్పాటు ద్వారా ఎంతో మంది కళాకారుల అభ్యున్నతికి పాటు పడిన నల్లమిల్లి కుటుంబ సేవలు కళాకారులు మరచిపోలేరన్నారు. మహా న్యూస్ ఎండీ మారెళ్ళ వంశీకృష్ణను ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో అభినయ నాటక పరిషత్ అధ్యక్షుడు అభినయ శ్రీనివాస్, రాష్ట్ర పరిషత్ నిర్వాహకుల సమాఖ్య అధ్యక్షుడు బుద్దాల వెంకటరామారావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పారిశ్రామికవేత్త మేడపాటి రామలింగారెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



3.35 లక్షల టన్నుల ధాన్యం సేకరణ

జేసీ చిన్నరాముడు

రాజమహేంద్రవరం, మే 21 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం సేకరణ వేగవంతం చేశామని జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు తెలిపారు. ఎక్కడా గింజ కూడా మిగలకుండా కొనుగోలు చేస్తామని తెలిపారు. ఇటీవల లక్ష్యం పూర్తి కావడంతో కొనుగోళ్లు నిలిపివేశారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ఈ మేరకు న్యాయం చేయాలంటూ రోడ్డెక్కారు. చాలా చోట్ల రహదారులు దిగ్బంధనం చేశారు.దీనిపై స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం పెంచారు. ఈ మేరకు కొనుగోళ్లు సాగు తున్నాయి.జిల్లాలో ఇప్పటి వరకూ 28,958 మంది రైతుల నుంచి 3,35,384.520 టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేశామని తెలిపారు. బుధవారం 1457.440 టన్నులు కొనుగోలు చేశామన్నారు. రూ.632.6 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని..ఇంకా రూ.139.48 కోట్లు జమ చేయాల్సి ఉందన్నారు.మరో వైపు అల్పపీడన ప్రభావం నేపథ్యంలో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు.చినుకులు పడితే పంట తడిచిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. చాలా చోట్ల కోతలు పూర్తయిపోవడంతో ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టారు. ఆయా ప్రాంతాల్లో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు.

ఇసుక చాలా ప్రమాదం.. ఎలా జారిపోతామో తెలియదు.. ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో అలాగే జరుగుతుంది. వాహనదారులు వెళుతూ వెళుతూ పడిపోతే ఆ వెనుక వచ్చే వాహనాలు వారిపైనుంచి వెళ్లిన సంఘటనలు ఇటీవల కోకొల్లలు.. ధవళేశ్వరంలో చూస్తే ఇటీవల ఒక కానిస్టేబుల్ కుమార్తెను బైక్‌పై ఎక్కించుకుని రోడ్డు పక్కగా వెళుతున్నాడు.. ఇసుకలో బైక్ టైర్ జారింది.. అంతే అతను వెళ్లి బస్ వెనుక చక్రాల కింద నలిగి మృతిచెందాడు.. మరో ఘటనలో ధవళేశ్వరం సాయిబాబా గుడి వద్ద ఒక యువకుడు ఇసుకలో జారిపడ్డాడు.. ఆ వెనుక వచ్చే లారీ అతని మీద నుంచి వెళ్లిపోవడంతో నుజ్జునుజ్జయిపోయాడు.. సీతానగరం మండలంలోనూ అలాగే జరిగింది. అయినా అధికారుల్లో మాత్రం చలనం లేదు.. చూస్తూ ఊరుకోవడం తప్ప.. లారీలను అదుపుచేసే చర్యలు మాత్రం కానరావడంలేదు.. దీంతో ఏ రోడ్డు చూసినా ఇసుక మయమే!



తస్మాత్ జాగ్రత్త : ధవళేశ్వరం క్యాయర్ బోర్డు వద్ద పరిస్థితి ఇది.. రాత్రి పగలు వేలాది వాహనాలు తిరుగుతుంటాయి.. అయినా ఇంతే.. ప్రస్తుతం వర్షం కురవడంతో వెళ్లే దారి కూడా బురదతో నిండిపోయింది..


జారిపోతున్నారు!

- రహదారులపై ఇసుక మేటలు
- ప్రమాదాలకు గురవుతున్న జనం
- లారీలపై పరిమితి మించి తరలింపు
- ధవళేశ్వరం, కొవ్వూరులో ఇంతే
- నిబంధనలు గాలికొదిలేసిన వైనం
- పట్టని అధికార గణం

ధవళేశ్వరం,మే 21 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీలకు అడ్డూ అదుపూలేకుండా పో తోంది.. 40 టన్నుల లారీలపై కొండలా ఇసుక వేసుకుని రోడ్డంతా చిమ్ముకుంటూ వెళ్లిపోతున్నారు..అయినా అడిగే నాథుడు లేడు... టార్పాలిన్లు కప్పాలని నిబంధనలు ఉన్నా కనీసం పట్టించుకోవడంలేదు. అయినా ఆయా వాహనాలను ఆపి ఎక్కడా కేసులు నమోదు చేసిన ఘటనలూ లేవు. దీంతో ఆయా వాహనాల డ్రైవర్లు రెచ్చిపోతున్నారు.లారీ కేబిన్లపై సైతం ఇసుక వేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసు కోవచ్చు. జిల్లాలో ధవళేశ్వరం గాయత్రీ రేవు నుంచి యథేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతోంది. ఆ రేవు దిగువ భాగంలో అటు రాజ మహేం ద్రవరం ఇటు ధవళేశ్వరం వైపునకు వెళ్లేందుకు మార్గం ఉంటుంది. భారీ ఇసుక లోడుతో దిగిన లారీలు ఇసుకను రోడ్డుపై చిమ్ముకుంటూ వెళుతు న్నాయి. గాయత్రి ర్యాంపు దిగువభాగంలో అయితే కిలోమీటర్ల లెక్కన ఇసుక పేరుకుపోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. క్వాయర్‌బోర్డు నుంచి కాటన్ బ్యారేజ్ వరకు రోడ్డుకు ఇరుపైపులా సుమారు 4 అడుగుల మేర ఇసుక పోగుబడి ఉండడంతో రద్దీ సమయంలో ద్విచక్రవాహనదారులు ప్రయాణించడం కష్టంగా మారింది. ఇసుకలో తరచూ ద్విచక్రవాహనదారులు జారి పడిపోతున్నారు. ధవళేశ్వరం సెంటర్, బొమ్మూరు సెంటర్, ఐఎల్‌టీడీ ఫ్లయ్ ఓవర్, రైతు బజార్ ఇలా ఎక్కడపడితే అక్కడ రోడ్లపై ఇసుక పేరుకుపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. జాతీయ రహదారిపై సైతం ఇసుక మేటలు కనిపిస్తున్నాయి. కొవ్వూరు వైపు ఇదే పరిస్థితి ఉంది. కొవ్వూరు గోష్పాదక్షేత్రం, వాడపల్లి ర్యాంపు, తాళ్లపూడి వైపు ఎక్కడపడితే అక్కడ ఇసుక రోడ్లపై పేరుకుపోయింది. కడియం మండలం బుర్రిలంక ర్యాంపు వద్ద జాతీయరహదారిపై ఇసుక పోగుబడిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణా వాహనాలపై కఠినంగా వ్యవహరించాల్సి ఉంది.



రోడ్డా.. గోదారా : ధవళేశ్వరం రోడ్డుపై ఇసుక



రోడ్డంతా ఇసుకే: కొవ్వూరు గోష్పాదక్షేత్రం వద్ద ఇలా..



కుచించుకుపోయిన రోడ్డు : రాజమహేంద్రవరం - ధవళేశ్వరం రహదారిపై అటూ ఇటూ పేరుకుపోయిన ఇసుక.. కి.మీ లెక్కన ఇంతే.

నాబార్డు డీడీఎంగా చక్రధర్ బాధ్యతల స్వీకరణ



రాజమహేంద్రవరం, మే 21 (ఆంధ్రజ్యోతి): నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ (డీడీఎం)గా చక్రధర్ రావూరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.అల్లూరి సీతా రామరాజు జిల్లా నుంచి బదిలీపై వచ్చారు.బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టర్ ప్రశాంతిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఇప్పటి వరకూ జిల్లాలో డీడీఎంగా వ్యవహరించిన డా.వైఎస్.నాయుడు కాకినాడ, కోనసీమ జిల్లాల ఏజీఎంగా ఉద్యోగోన్నతిపై వెళ్లిన విషయం తెలిసిందే.



చినుకులు పడినా.. తప్పని ఉక్కబోత

రాజమహేంద్రవరం, మే 21 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో బుధవారం 189 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అనపర్తిలో గరిష్ఠంగా 25.4మిమీ.. రాజమహేంద్రవరం అర్బన్‌లో కనిష్ఠంగా 2.4 మి.మీ వర్షం కురిసింది. జిల్లాలో బుధవారం తెల్లవారుజాము నుంచే వర్షం ప్రారంభమైంది. అయితే రాజమహేంద్రవరం సిటీతో పాటు చాలా ప్రాంతాల్లో అరగంటకే సద్దుమణిగింది. ఉష్ణోగ్రతలు పెద్దగా లేనప్పటికీ గాలిలో తేమశాతం పడిపోవడంతో రోజంతా ఉక్కబోతతో జనం ఇబ్బంది పడ్డారు.

ఒంటికి ... యోగా మంచిదేగా!

● ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ● ఘనంగా యోగా డే



పట్టణంలో యోగాసానాలు వేసి అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి , తదితరులు

కొవ్వూరు, మే 21 (ఆంధ్రజ్యోతి): యోగాతో ఒంటికి చక్కని ఆరోగ్యం చేకూరుతుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలో మున్సిపల్ కమిషనర్ టి. నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో బుధవారం యోగాంధ్ర కర్టెన్ రైజర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా మున్సిపల్, సచివాలయం, మెప్మా, ఆర్టీసీ ఉద్యోగులు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి యోగాపై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో పాటు ఎమ్మెల్యే ముప్పిడి యోగాసానాలు వేసి యోగా విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన ఇంటర్నేషనల్ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో జూన్ 21 వరకు యోగా కర్టెన్ రైజర్స్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒకేరోజు రెండుకోట్ల మందితో యోగా సానాలు వేయించి గిన్నిస్‌రికార్డు సాధించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా ప్రాధాన్యతను దేశ వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో నెలరోజుల పాటు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో రెండు కోట్ల మందితో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యుడు కంటమణి రామకృష్ణారావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూరపనేని చిన్ని, కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ, ఆర్టీసీ డీఎం వైవీవీఎన్ కుమార్ పాల్గొన్నారు.

నల్లజర్ల: యోగాతో మంచి ఆరోగ్యం చేకూరుతుందని ప్రభుత్వ వైద్యుడు గంగాధర్, తహశీల్దార్ నాయుడు అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో యోగా గురువు దూబకుంట్ల రాజారావు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటివాటిని ప్రభుత్వ ఉద్యోగులతో చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సింహాద్రి రావు, డాక్టర్ సిరాజుద్దీన్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

చాగల్లు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎం. మెరికమ్మ మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిదన్నారు. ఎంపీడీవో ఆర్. శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం నుంచి వచ్చేనెల 21వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయా ల్లోనూ యోగా నిర్వహిస్తామన్నారు. డిప్యూటీ ఎంపీడీవో ఆర్.శ్రవణ్ కుమార్, ఎంఈవోలు యు. గురునాథం, సుభాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి. పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: యోగాతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారుచేసుకోవాలని ఎంపీడీవో టీబీవీ రమణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం యోగాపై అవగాహన కల్పించారు. మండల ఏఎస్‌వో జోడాల మాట్లాడుతూ ప్రతివ్యక్తి నిత్యం యోగాను ఒక భాగం చేసుకోవాలన్నారు. అనంతరం పీహెచ్‌సీ డాక్టర్, ఎస్ఐ రామకృష్ణ మాట్లాడారు. ఎంఈవో బాలామణి, నెహ్రూజీ, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపూడి : యోగాసానాలపై అవగాహన కల్పిస్తున్న ఉద్యోగులు



నల్లజర్లలో మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

క్లస్టర్ విధానంతో వీఆర్వోలకు నష్టం



నల్లజర్లలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వీఆర్వోలు

నల్లజర్ల, మే 21 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ అధికారులను క్లస్టర్ విధానంలో రైషనలైజేషన్ పేరుతో ప్రభుత్వం విడుదల చేసిన జీవోనెం బర్- 4 ద్వారా వీఆర్వోలకు తీవ్రనష్టం కలుగు తుందని మండలంలోని వీఆర్వోలు బుధవారం తహశీల్దార్ నాయుడుకి వినతిపత్రం అందించారు. రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ఒక సచివాల యానికి వీఆర్వో, మరొక సచివాల యానికి సర్వేయర్‌ను కేటాయించడం ద్వారా వీఆర్వోలు మిగులుగా ఉంటున్నారని, వీరిని ఏ శాఖలోకి సర్దుబాటు చేస్తారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. కార్యక్రమంలో వీఆర్వోల సంఘం అధ్యక్షుడు శామ్యూల్, లక్ష్మణమూర్తి, రాంబాబు, సునీత, వరలక్ష్మి, చంద్రబాబు, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం



కొవ్వూరులో ప్రచారం నిర్వహిస్తున్న హిందూ జ్ఞానవేదిక సభ్యులు

కొవ్వూరు, మే 21 (ఆంధ్రజ్యోతి): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. వేసవిసెలవులను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన 101 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేసి, జ్ఞానమార్గాన్ని అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో హిందూ జ్ఞానవేదిక రాజమహేంద్రవరం కమిటీ అధ్యక్షుడు శేఖర్‌బాబు, లక్ష్మీనారాయణ, సోమినాయుడు, నాగేశ్వరరావు, వ్యాస్, భరత్, సత్యవతి, సరిత, రమాదేవి, సూర్యకుమారి, చిన్నారి, తదితరులు పాల్గొన్నారు.

'రాజీవ్‌గాంధీ అడుగుజాడల్లో మనమంతా నడుచుకోవాలి'



రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జిల్లా కాంగ్రెస్ నేతలు

దేవరపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ అడుగుజాడల్లో మనమంతా నడుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి వెలగా రామకృష్ణ, రాష్ట్ర కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీహరిబాబు పేర్కొన్నారు. దేవరపల్లిలోని మూడు రోడ్ల సెంటర్ వద్ద ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెలగా రామకృష్ణ, కాకర్ల శ్రీహరిబాబు మాట్లాడుతూ చిన్నవయస్సులోనే ప్రధానమంత్రి పదవి చేపట్టి దేశాన్ని అన్నిరంగాల్లోనూ అభివృద్ధి సాధించే విధంగా కృషిచేశారన్నారు. రాజీవ్‌గాంధీ చేపట్టిన సంస్కరణల వల్ల పంచాయతీ వ్యవస్థ మరింత పటిష్టత జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పాపోలు గంగారావు, పార్టీ నాయకులు చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు: మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టా సుబ్బారావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ కృషిని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గెల్లా భాస్కరరావు, అయినంద సుబ్రహ్మణ్యం గౌడ్, గుడాల వీరేష్, కొనకళ్ల సతీష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



చాగల్లులో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంత్రి కందుల దుర్గేష్ ఆకస్మిక పర్యటన



నిడదవోలులో కాలువ పనులను పరిశీలిస్తున్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, మే 21 (ఆంధ్రజ్యోతి): మురు గునీటి కాలువల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి, ప్రజారోగ్యానికి అధికారులు పెద్దపీట వేయాలని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డులో జరుగుతున్న మురుగు నీటి కాలువ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ నాణ్యతతో పాటు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ఈయనతోపాటు పార్టీ నేతలు ఉన్నారు.

తాళ్లపూడిలో తిరంగ ర్యాలీ



ర్యాలీ చేస్తున్న బీజేపీ నాయకులు

తాళ్లపూడి, మే 21 (ఆంధ్రజ్యోతి) : తాళ్లపూడిలో ఉగ్రదాడిలో అమరులైన సైనికులకు వందనాలు సమర్పిస్తూ బుధవారం తిరంగ యాత్ర చేపట్టారు. 1000 మీటర్ల త్రివర్ణ పతాకాన్ని ర్యాలీగా ఊరేగించారు. కార్యక్రమంలో బీజేపీ నేత పిల్లమర్రి, ఇందుగుల రామకృష్ణ, అడ్డా శ్రీరామ మోహన్, నక్క వెంకటేశ్వరరావు, కడలి కిరణ్‌కుమార్, షరీఫ్, ఉద్యోగులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడి మృతి

కొవ్వూరు, మే 21 (ఆంధ్రజ్యోతి) : రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందిన ట్టు తాడేపల్లిగూడెం రైల్వే ఎస్ఐ పి. అప్పారావు తెలిపారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ ఒకటో నెంబర్ ప్లాట్‌ఫారం శివారున బుధవారం ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. మృతుడికి సంబంధించి ఎటువంటి వివరాలు తెలియరాలేదు. వయస్సు సుమారు 65 సంవత్సరాలు ఉంటుందని, అతని ఒంటిపై నీలం రంగు గళ్ల లుంగీ, నీలం, తెలుపు రంగు గళ్ల చొక్కా ఉన్నాయన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9347237683 నెంబర్‌ను సంప్రదించాలని ఎస్ఐ సూచించారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : శేషారావు



వేలివెన్నులో చెక్కులు పంపిణీ చేస్తున్న శేషారావు

ఉండ్రాజవరం, మే21 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే, నిడదవోలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు అన్నారు. వేలివెన్నులో బుధవారం పెరవలి, ఉండ్రాజవరం, నిడదవోలు పట్టణం, నిడదవోలు రూరల్ మండలాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.13,05,600 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషిచేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కొవ్వూరు ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి చేతులమీదుగా లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. చాగల్లుకు చెందిన కోడూరి ఆనంద్‌కు రూ.1,31,728, గౌరిపల్లికి చెందిన గుంటి పోసమ్మకు రూ. 22,000 వేలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు కొడవటి రవి,కామయ్య, ఉప్పులూరి శ్రీను, గద్దే వీర్రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



బాధితులకు చెక్కులు అందజేస్తున్న కొవ్వూరు ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి

మంత్రి అచ్చెన్నాయుడుని కలిసిన జవహర్



కొవ్వూరు, మే 21 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌గా నియమితులైన సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని కేఎస్ జవహర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

మట్టి అక్రమ రవాణా నిలిపివేత

నల్లజర్ల, మే 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుభద్ర పాలెం సీతమ్మ ఆవ చెరువులో బుధవారం కొంతమంది అక్రమంగా మట్టిని తరలిస్తుండగా గ్రామస్థుల అడ్డుకున్నారు. దీనిపై తహశీల్దార్ నాయుడుకి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఆదేశాల మేరకు వీఆర్వో మోహన్ సంఘటన స్థలానికి వెళ్లి అక్రమ రవాణాను నిలిపివేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాష్ట్ర కౌన్సిల్ సభకు తరలిరండి

నల్లజర్ల, మే 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 3వ రాష్ట్ర కౌన్సిల్ సభ జూన్ 5న విజయవాడలో జరుగుతుందని, దీనికి ఉద్యోగులంతా హాజరై సభను విజయవంతం చేయాలని గోపాలపురం నియోజకవర్గ అధ్యక్షురాలు (డీటీనల్లజర్ల) వల్లూరి శాంతిప్రియ పిలుపునిచ్చారు. ఎన్. రాజు, ఎస్.ప్రసాద్, సర్దార్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యూనివర్సిటీని కాపాడుకున్నాం

● రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



మంత్రి లోకేష్‌కు గతంలో తాను పెట్టిన లేఖను చూపిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, మే 21(ఆంధ్రజ్యోతి): చారిత్రక రాజమహేంద్రవరానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని సాధించగలిగామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం తిలక్‌రోడ్డులోని తన కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజమహేంద్రవరం కేంద్రంగా తెలుగువిశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లపాటు హైదరాబాద్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీని రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ తాను 2024 ఆగస్టు 5న మంత్రి నారాలోకేష్‌కు ప్రతిపాదన పంపించానని చెప్పారు. దీనిపై పూర్తి వివరాలు పంపించాలని ఆయన సూచించడంతో 2024 సెప్టెంబరు 17న అన్ని వివరాలు అందజేసినట్లు చెప్పారు. ఆనాడు దివంగత ఎన్టీఆర్ ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపిస్తే.. నేడు ఆయన మనువడు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషిచేశారని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని మన తెలుగు వారసత్వం చరిత్ర ప్రతిబింబించేలా రాజమహేంద్రవరంలో తెలుగు యూనివర్శిటీని స్థాపించాలని కోరినట్టు ఆదిరెడ్డి వాసు గుర్తుచేశారు. అదేవిధంగా 10వ షెడ్యూల్‌లో ఆగిపోయిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ, ఆంధ్రమహిళా సంస్కృతిక కళాశాల ఏర్పాటు కోసం కూడా తాను కోరానని చెప్పారు. బొమ్మూరు సాహిత్య పీఠానికి 40 ఎకరాల భూమి ఉందని అందులో జీపీసీఎల్, నాక్, కలెక్టర్ కార్యాలయం భవనాలకు కేటాయించిన వాటిని మినహాయించగా ఇంకా 12 ఎకరాలు పైబడి యూనివర్శిటీకి ఉందన్నారు. యూనివర్సిటీ కార్యకలాపాలు రాజమహేంద్రవరం నుంచి ప్రారంభం అవుతాయి కాబట్టి ఇంకా కావాల్సిన సదుపాయాలు నిర్మాణాలపై మంత్రి లోకేష్‌ను కలిసి వివరిస్తామన్నారు. తెలుగు యూనివర్శిటీకి సంబంధించి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేసిన ప్రొఫెసర్ నిరీక్షణ బాబుకు అభినందనలు తెలిపారు. రాజమహేంద్రవరం కేంద్రంలో యూనివర్శిటీ ఏర్పాటుకు కృషిచేసిన ఆదిరెడ్డి వాసుకు నిరీక్షణ బాబు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వై.శ్రీను, కాశినవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాస్, బుడ్డిగ రాధా, కొయ్యల రమణ, బుడ్డిగం రవి, మరుకుర్తి రవియాదవ్, మొకమాటి సత్యనారాయణ, బీజేపీ నాయకులు అడబాల రామకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

చెత్తసేకరణలో నందిగంపాడుకు ప్రథమస్థానం

చాగల్లు, మే 21 (ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి చెత్తసేకరణ, సంపద తయారీ కేంద్రం నిర్వహణపై రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేలో నందిగంపాడు పంచాయ తీ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి వి. శిరీషరాణిని, ఎంపీడీవో ఆర్. శ్రీదేవి, మండల స్థాయి అధికా రులు ఘనంగా సన్మానించారు. కొవ్వూరు డివిజన్ పరిధిలోని చాగల్లు, నెలటూరు, దారవరం, బ్రాహ్మణగూడెం, ఊనగట్ల, మల్లవరం, పంచాయతీలు మెరుగైన ఫలితాలు సాధించి డివిజన్‌స్థాయిలో ద్వితీయస్థానం పొందాయి. ఈవోఆర్డీ ఆర్. శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్‌కు కృతజ్ఞతలు

● రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

రాజమహేంద్రవరం రూరల్, మే 21 (ఆంధ్రజ్యోతి): పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రంగా రాజమహేంద్రవరం ప్రాంగణాన్ని నిర్ణయిస్తూ రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయంపై రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయచౌదరి హర్షం వ్యక్తం చేశారు. అమెరికాలో వున్న ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తాను అనేక పర్యాయాలు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు కళలకు నిలయమైన రాజమహేంద్రవరం నగరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయం ప్రధాన కేంద్రంగా మార్చాల్సిన ఆవశ్య కత ఉందని వివరించానని చెప్పారు. రాష్ట్ర విభజన సమయంలో తెలుగు విశ్వ విద్యాల యంను 10వ షెడ్యూల్‌లో చేర్చడం వల్ల అనేక పాలనాపరమైన ఇబ్బందులు ఎదుర్కొని నామమాత్ర సంస్థగా మారి, దీని వ్యవస్థాపక లక్ష్యం దెబ్బతినే పరిస్థితి తలెత్తిందన్నారు. విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రం రాజమహేం ద్రవరంలో ఏర్పాటుచేయడం వల్ల స్థానికంగా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, ఈ ప్రాంత కళాకారులు, భాషాభిమానులు వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఎంతో అవకాశం దొరుకుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వంలో తెలుగుకు వెలుగులు

● మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

రాజమహేంద్రవరం సిటీ, మే 21(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో తెలుగుకు వెలుగులు వచ్చాయని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. ఈమేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజమహేంద్రవరం కేంద్రంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పా టుచేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుని ఆమోదించడం నిజంగా చాలా ఆనందించదగ్గ విషయమన్నారు. గోదావరి ప్రజల కోరిక ఇది అన్నారు. పదో షెడ్యూల్‌లో పెట్టిన వర్శిటీలో ఏపీలో అడ్మిషన్లు ఆపేస్తే ... గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తన కుమారుడు ఆదిరెడ్డి వాసు మంత్రి నారా లోకేష్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతో సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంలో తెలుగువిశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేస్తూ మంత్రి మండలి ఆమోదం తెలపడంపై ధన్యవాదాలు తెలిపారు.